
ఆదివారం
గత వారం రోజుల్లో విశేషాలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
: fb.com/vaartha Digital
Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
21-06-2025 శనివారం

అంతర్జాతీయ యోగా డే
వేడుకలకు 11 ఏళ్లు


## అంతర్జాతీయ యోగా డే వేడుకలకు 11 ఏళ్లు




**అంతర్జాతీయ** యోగా దినోత్సవం జరుపుకుంటున్న ఘనమైన ప్రయాణానికి ఈ సంవత్సరం 11 ఏళ్లు పూర్తయ్యాయి. మొదటిసారిగా 2015 జూన్ 21న భారతదేశ రాజధాని ఢిల్లీలోని రాజ్‌పథ్‌లో ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో ఈ వేడుకలు ప్రారంభమయ్యాయి. యోగా ప్రాచీన భారత సంప్రదాయం కాబట్టి దీనికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు ఇవ్వాలన్న ఉద్దేశంతో 2014 సెప్టెంబర్ 27న ఐక్యరాజ్యసమితి సాధారణ సభలో ప్రధాని మోదీ యోగా డే ప్రతిపాదన చేశారు. అనంతరం డిసెంబర్ 11న గీవి ఈ ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. కోవిడ్ కాలంలో కూడా యోగా వేడుకల జోరు కరోనా మహమ్మారి కారణంగా 2020, 2021 సంవత్సరాల్లో యోగా డే వేడుకలు వర్చువల్ విధానంలో నిర్వహించాల్సి వచ్చింది. అయినప్పటికీ ప్రజల ఉత్సాహం ఏమాత్రం తగ్గలేదు. 2023లో ఈ కార్యక్రమాన్ని అమెరికాలో ఘనంగా నిర్వహించగా, మోదీ స్వయంగా పాల్గొన్నారు. యోగా డే ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించాలన్న లక్ష్యంతో ప్రపంచవ్యాప్తంగా ఈ కార్యక్రమం విస్తరించింది. 2025లో విశాఖలో యోగా చరిత్ర ఈ ఏడాది యోగా డే వేడుకలకు ఆంధ్ర ప్రదేశ్ లోని విశాఖపట్నం వేదికగా మారింది. లక్షలాది మంది ప్రజలు భాగస్వామ్యంతో యోగా సాధన చేస్తూ విశాఖ తీరాన్ని యోగా రంగ స్థలంగా మార్చారు. ఆర్‌కే బీచ్ నుండి భీమిలి వరకు 26 కిలోమీటర్ల పొడవున ప్రజలు ఒకే సమయానికి యోగా సనాలు వేసేలా భారీ ఏర్పాట్లు చేశారు. యోగా డేకు ఈ స్థాయి పాల్గొనడం ద్వారా విశాఖ గిన్నిస్ వరల్డ్ రికార్డుల్లో చోటు దక్కించాలన్న సంకల్పంతో ముందుకు సాగుతోంది.

## యోగాకు వయసుతో పట్టింపు లేదు : మోదీ




**విశాఖపట్నంలో** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని భారీ స్థాయిలో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రధాని నరేంద్ర మోదీ , యోగా ప్రాధాన్యతపై ఆసక్తికరంగా మాట్లాడారు. ఆయన వెంట ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, పలు వురు మంత్రులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మోదీకి ప్రత్యేక జ్ఞాపికను అందజేసి సన్మానించారు. ప్రధాని మోదీ సభను ఉద్దేశించి మాట్లాడుతూ, అందరికీ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభా కాంక్షలు" అంటూ ప్రసంగం ప్రారంభించారు. యోగా ఒక దేశపు సాంప్ర దాయం మాత్రమే కాదు, ఇది ప్రపంచాన్ని ఒక్కటిగా చేసే గొప్ప సాధనం అని ఆయన అభిప్రాయపడ్డారు. యోగా దినోత్సవాన్ని ప్రపంచ దేశాలు అంగీకరించాయి. 175 దేశాలు దీనికి మద్దతు ఇవ్వడం విశేషం. ఇది భారత్‌కు లభించిన ఒక గొప్ప గౌరవం, అని ఆయన చెప్పారు. యోగా వయస్సుకీ, పరిమితికీ అతీతం యోగా వల్ల మానవత్వం బలపడుతుందన్న మోదీ, గత పదేళ్లలో యోగా ఎంతో మంది జీవితాల్లో మార్పు తీసుకువచ్చిందన్నారు. ఇప్పుడు గ్రామాల్లో కూడా యువతరం యోగాను స్వీకరిస్తోంది. ఇది ఒక శుభ సూచకం, అని వ్యాఖ్యానించారు. యోగా చేయడానికి వయస్సు అడ్డంకి కాదని, దానిలో ఎలాంటి భేదభావం లేదని స్పష్టం చేశారు. ఆరోగ్య జీవితం కోసం యోగా కీలకం ప్రతిరోజూ యోగా చేస్తే శరీరానికి, మనసుకు విశ్రాంతి లభిస్తుంది. ఇది శారీరకంగా మాత్రమే కాదు, మానసికంగా కూడా ఆరోగ్యాన్ని పెంచుతుంది, అని ప్రధాని మోదీ అన్నారు. ప్రతి ఒక్కరూ తమ జీవితంలో యోగాను భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకలు విశాఖలో పండుగ వాతావరణాన్ని తలపించాయి. ప్రధాని మోదీ రాకతో నగరం యోగా కేంద్రమైంది. వేలాదిమంది ప్రజలు ఉత్సాహంగా పాల్గొని ఈ వేడుకను అద్భుతంగా మార్చారు.

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అరెస్టును ఖండించిన కేటీఆర్

**తెలంగాణ** ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్టు వ్యవహారం రాష్ట్ర రాజకీయ వాతావరణాన్ని మరింత వేడెక్కిస్తోంది ఆయన అరెస్టును తెరాస నేతలు తీవ్రంగా తప్పుబడుతున్నారు. ముఖ్యంగా నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావులు తీవ్ర స్థాయిలో స్పందించారు. >> 2




## నైరుతి రుతుపవనాల ప్రభావంతో తెలంగాణలో రెండు రోజులు వర్షాలు

**తెలంగాణ లో** వాతావరణ పరిస్థితుల్లో అనూహ్య మార్పులు చోటుచేసుకుంటున్నాయి. బంగాళఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం, నైరుతి రుతుపవనాల ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఇది శనివారం, ఆదివారం రోజుల్లో మరింత ప్రభావాన్ని చూపనుందని తెలుస్తోంది. ముఖ్యంగా ఈ ప్రభావం తేలికపాటి నుంచి మోస్తరు వర్షాల రూపంలో కనిపించనుంది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు తెలంగాణలో వర్షాల తీరును పరిశీలిస్తే, కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులు సహితంగా వర్షాలు పడే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. గంటకు 30 నుండి 40 కిలోమీటర్ల వేగంతో ఈదరు గాలుల వీస్తాయని వాతవరణ శాఖ తెలిపింది. ఈదురు గాలులు బలంగా వీచే సూచనలు హైదరాబాద్ వాతావరణ కేంద్రం తాజా హెచ్చరికల ప్రకారం, రాష్ట్రంలోని శని, ఆదివారాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలతో పాటు గంటకు 30 నుండి 40 కిలోమీటర్ల వేగంతో ఈదరు గాలులు వీస్తాయని వాతవరణ శాఖ తెలిపింది.



## టీడీపీకి జేజేలు కొట్టకపోతే తోక కత్తిరిస్తాం

**ఏపీ** గత వైసీపీ ప్రభుత్వంలో మంత్రిగా బాధ్యతలు నిర్వహించి, ఎన్నికల ముందు టీడీపీలో చేరి, ప్రస్తుతం గుంతకల్లు టీడీపీ ఎమ్మెల్యేగా గెలిచిన మాజీ మంత్రి గుమ్మనూరు జయరాం చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర కలకలం రేపాయి. ఇటీవల గుత్తిలోని ఓ ఫంక్షన్ హాలులో సంస్థాగత ఎన్నికలపై పార్టీ శ్రేణులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా, స్థానిక సంస్థల ఎన్నికల లోపు వైసీపీ నాయకులు అంతా టీడీపీకి జేజేలు కొడితే సరి, లేదంటే తోక కత్తిరించి సున్నం పెట్టే రోజు వస్తుందంటూ ఆయన చేసిన సంచలన వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేకెత్తించాయి. ఈ వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. ఒక ప్రజాప్రతినిధిగా ఇలాంటి భాషను ఉపయోగించడం ఎంతవరకు సమంజసమని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇది కేవలం ఒక హెచ్చరికా లేక రాజకీయ ప్రత్యర్థులను బెదిరించే ప్రయత్నమా అనే చర్చ జరుగుతోంది. గుమ్మనూరు జయరాం హెచ్చరికలు, స్థానిక ఎన్నికల వ్యూహం ఈ సమీక్షా సమావేశంలో గుమ్మనూరు జయరాం తన పార్టీ శ్రేణులకు స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాన్ని వివరించారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులుగా తమ వాళ్లనే గెలిపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అంతేకాకుండా, ఎన్నికల్లో వైసీపీ నాయకుడు ఏ ఒక్కరూ నామినేషన్ వేయకుండా చూసుకోవాలని ఆదేశించడం గమనార్హం. ఇది ఎన్నికల ప్రక్రియలో ఒక పార్టీ ప్రత్యర్థి పార్టీని పూర్తిగా అడ్డుకోవాలని చూస్తున్నట్టుగా కనిపిస్తోంది. ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని కొందరు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. గత ఎన్నికల్లో తనను రౌడీ, గుండా, ఖూనీకోరు అని అన్నారని, కానీ తాను అందర్నీ ప్రేమించేవాడినని ఆయన చెప్పుకొచ్చారు. ఈ వ్యాఖ్యలు గత ఎన్నికల ప్రచారాన్ని, వ్యక్తిగత దూషణలను గుర్తు చేస్తున్నాయి. తన కుటుంబాన్ని ఆదరించిన ప్రతి కార్యకర్త, నాయకులను మరచిపోనని ఆయన మాట ఇచ్చారు. ఇది తన మద్దతుదారులకు భరోసా ఇచ్చే ప్రయత్నంగా చూడవచ్చు. రెడ్ బుక్ వ్యాఖ్యలు, వివాదాల పరంపర గుమ్మనూరు జయరాం చేసిన మరో కీలక వ్యాఖ్య నారా లోకేశ్ రెడ్ బుక్ మూసివేసినా తాను మాత్రం స్థానిక సంస్థల ఎన్నికల అనంతరం తెరుస్తానని హెచ్చరించడం. నారా లోకేశ్ గతంలో వైసీపీ నాయకుల అక్రమాలను, తప్పులను నమోదు చేయడానికి రెడ్ బుక్ అనే అంశాన్ని ప్రస్తావించిన విషయం తెలిసిందే. ఇప్పుడు గుమ్మనూరు జయరాం కూడా అదే తరహాలో హెచ్చరించడం ద్వారా స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత తమ ప్రత్యర్థులపై చర్యలు ఉంటాయని పరోక్షంగా చెప్పినట్టు అయింది. ప్రస్తుతం గుమ్మనూరు జయరాం చేసిన ఈ సంచలన వ్యాఖ్యల వీడియో సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. ఈ వీడియో రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ చర్చకు దారితీసింది. గుమ్మనూరు జయరాం గత వైసీపీ ప్రభుత్వంలో మంత్రిగా బాధ్యతలు నిర్వహించి, ఎన్నికల ముందు టీడీపీలో చేరి మరల ఎమ్మెల్యేగా గెలిచిన విషయం తెలిసిందే. ఇంతకు ముందు కూడా గుమ్మనూరు జయరాం పలు సందర్భాల్లో చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. ఈ వివాదాస్పద వ్యాఖ్యలు ఆయనకు కొత్తేమీ కాదని, గతంలోనూ ఆయన ఇలాంటి వ్యాఖ్యలు చేసి వార్తల్లో నిలిచారని రాజకీయ పరిశీలకులు గుర్తు చేస్తున్నారు. ఈ వ్యాఖ్యలు స్థానిక సంస్థల ఎన్నికల వేడిని మరింత పెంచే అవకాశం ఉంది.




## ప్రధాని మోడీకి గిన్నిస్ కానుకగా యోగాంధ్ర : నారా లోకేశ్

**ఏపీ** విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ విశాఖపట్నంలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమం విజయవంతం కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్షలను ప్రధాని నరేంద్ర మోదీ నెరవేరుస్తున్నారని, దానికి కృతజ్ఞతగా ఆయనకు ఒక గిన్నిస్ రికార్డును కానుకగా అందించాలనే సదుద్దేశంతో యోగాంధ్ర కార్య క్రమాన్ని నిర్వహించినట్లు లోకేశ్ తెలిపారు. ప్రజల చైతన్యానికి అద్భుత స్పందన మేము ఊహించిన దానికంటే ఎక్కువ మంది ప్రజలు యోగాంధ్ర కార్యక్రమానికి తరలివచ్చారు. ప్రజలలో వెల్లివిరిసిన చైతన్యం కారణంగానే యోగాంధ్ర ఇంతటి ఘన విజయం సాధించింది. ప్రధానమంత్రి ఇచ్చిన పిలుపునకు స్పందించి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు" అని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. శాంతియుత వాతావరణం కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో ముగియడానికి పటిష్టమైన ఏర్పాట్లే కారణమని ఆయన అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలు నాపై మరింత బాధ్యతను పెంచాయి. యోగాంధ్ర కార్యక్రమం కేవలం ఒక ఈవెంట్ కాదు. ఇది యావత్ ఆంధ్రుల విజయం" అని లోకేశ్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దిశగా సంకల్పం రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికల గురించి మాట్లాడుతూ.. పరిపాలన సౌలభ్యం కోసమే అమరావతిని రాజధానిగా ఏర్పాటు చేశాం. అయితే, అభివృద్ధిని అన్ని ప్రాంతాలకూ వికేంద్రీకరిస్తాం" అని లోకేశ్ స్పష్టం చేశారు. విశాఖ భవిష్యత్తుపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారు. విశాఖపట్నం నగరాన్ని దక్షిణ భారతదేశంలోనే అత్యున్నతమైన ఐటీ హబ్‌గా తీర్చిదిద్దాలన్నది మా సంకల్పం. దీని ద్వారా విశాఖలో ఐదు లక్షల ఐటీ ఉద్యోగాలను సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం," అని మంత్రి నారా లోకేశ్ వివరించారు. అమరావతి రాజధానిగా - పరిపాలన సౌలభ్యం కోసమే అమరావతిని రాజధానిగా ఏర్పాటు చేయడం ద్వారా పరిపాలనకు అనువైన కేంద్రాన్ని నిర్మించామని," అభివృద్ధిని వికేంద్రీకరించిన విధంగా అన్ని ప్రాంతాలకు విస్తరించడానికి కట్టుబడి ఉన్నాం" అని లోకేశ్ స్పష్టం చేశారు. విశాఖపట్నాన్ని అత్యున్నతమైన ఐటీ కేంద్రంగా తీర్చిదిద్దాలన్నది తమ లక్ష్యమని లోకేశ్ చెప్పారు. ఐదు లక్షల ఐటీ ఉద్యోగాల అవకాశాలు కల్పించాలన్న సంకల్పం తెలిపారు. దీనివల్ల స్థానిక యువతకు ఉపాధి, ప్రాంతీయ అభివృద్ధి చురుగ్గా జరగనుందని అభిప్రాయపడ్డారు.




## ఫోన్ ట్యాపింగ్ పై బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు




**కరీంనగర్‌లో** ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం: కేసీ ఆర్, కేటీఆర్‌లను విచారించాలని బండి సంజయ్ డిమాండ్ కేంద్ర మంత్రి బండి సంజయ్ ఫోన్ ట్యా పింగ్ వ్యవహారంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కరీంనగర్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం మీడియాతో మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక కుటుంబాల జీవితాలతో ఆడుకుందని, ఈ వ్యవహారం వెనుక ఎవరున్నారో ప్రజలకు స్పష్టంగా తెలుస్తోందని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ ప్రధానంగా హైదరాబాద్, సిరి సిల్ల కేంద్రంగా జరిగిందని ఆయన వెల్లడించారు. ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సిట్ దర్యాప్తు కేవలం తూతూమంత్రంగా" సాగుతోందని విమర్శించారు. సిట్ దర్యాప్తుపై బండి సంజయ్ అసంతృప్తి : సిట్ దర్యాప్తు తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు, టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్‌రావు అనేక కుటుంబాలను నాశనం చేశారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభాకర్ రావు విదేశాలకు పారిపోయారని, ఇప్పుడు >> 2

## ఎన్నికల బలోపేతానికి 23 కొత్త కార్యక్రమాలు

**ఆంధ్రప్రదేశ్** ఎన్నికల ప్రక్రియ బలోపేతంలో మీడియా పాత్ర కీలకమని పి. పవన్ వెల్లడి భారత ఎన్నికల సంఘం ఉప సంచాలకులు పి. పవన్, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల ప్రాముఖ్యతను, పోలింగ్ శాతాన్ని పెంచడంలో మీడియా పాత్రను నొక్కి చెప్పారు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం ఆధ్వర్యంలో జరిగిన ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా ప్రతినిధులతో జరిగిన ముఖాముఖి చర్చా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రజలచే ఎన్నుకోబడిన ప్రతినిధులతో ప్రభుత్వాలను ఏర్పాటు చేయడంలో ఎన్నికలు కీలక పాత్ర పోషిస్తాయని, అటువంటి ఎన్నికల్లో పోలింగ్ శాతాన్ని పెంచడంలో మీడియా కీలక పాత్ర వహిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ప్రాంతీయ స్థాయిలో భారత ఎన్నికల సంఘం కమ్యూనికేషన్ ప్రభావాన్ని, పరిధిని పెంచడం ద్వారా ఓటర్లను చైతన్యపరచడంలో ప్రాంతీయ మీడియా ప్రతినిధులు సహకరించాలని ఆయన కోరారు. ఇది కేవలం సమాచార వ్యాప్తి మాత్రమే కాదని, ఓటర్లను ఎన్నికల ప్రక్రియలో చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహించే సామాజిక బాధ్యత అని ఆయన అన్నారు. స్థానిక భాషలలో, స్థానిక సమస్యలపై దృష్టి సారించి ప్రజలకు మరింత చేరువకావాలని పి. పవన్ మీడియా ప్రతినిధులను ఉద్బోధించారు. ఓటర్లలో ఎన్నికల పట్ల అవగాహన, విశ్వాసం పెంపొందించడానికి మీడియా నిరంతరం కృషి చేయాలని ఆయన అభిప్రా యపడ్డారు. నిది। నూతన కార్యక్రమాలు, సంస్కరణలు: పౌరు లకు మెరుగైన సౌకర్యాలు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల ప్రక్రియను మరింత బలోపేతం చేసేందుకు భారత ఎన్నికల సంఘం చేప ట్టిన 23 నూతన కార్యక్రమాలు, ఓటర్లు, రాజకీయ పార్టీలు, ఎన్నికల సిబ్బందికి కల్పిస్తున్న సదుపాయాలు, ప్రక్రియాత్మక సంస్కరణలు, చట్టపరమైన చర్యలు, ఈసీఐ నూతన ఆవిష్కరణలు మరియు వనరులను వివరించారు. ఓటర్లకు కల్పిస్తున్న సౌకర్యాల్లో భాగంగా దాదాపు 20 ఏళ్ల తర్వాత ఉప ఎన్నికలకు ముందు ప్రత్యేక సార్వత్రిక నమోదు కార్యక్రమాన్ని చేపడుతున్నామని, ఓటర్ సమాచార స్లిప్‌లు మరింత ఉపయోగకరంగా మారనున్నాయని, ఓటర్ సీరియల్ నంబర్ మరియు పార్ట్ నంబర్‌ను స్పష్టంగా చూపించనున్నామని అన్నారు. మరణాల నమోదుకు సంబంధించిన డేటాను ఆర్‌జీఐ డేటాబేస్ నుండి సేకరించి, ధృవీకరణ తర్వాత ఓటరు జాబితాలో మార్పులు చేయడం జరుగుతుందన్నారు. ఒక్కో పోలింగ్ కేంద్రానికి గరిష్ఠంగా 1200 మంది ఓటర్లకే అనుమతిస్తున్నామని, ఓటర్లకు మొబైల్ డిపాజిట్ సదుపాయాన్ని, అపార్టుమెంట్లు, కాలనీల్లో అదనపు పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. డూప్లికేట్ నిశిది నంబర్ల సమస్యకు పరిష్కారం, డిజిటల్ అందుబాటు యూనిక్ నిశిది నంబర్ పద్ధతిని అమలు పరచడం ద్వారా డూప్లికేట్ నిశిది నంబర్ల సమస్య పరిష్కరించడం జరిగిందన్నారు. భారత ఎన్నికల సంఘం, ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన సమాచారాన్ని పలు వెబ్‌సైట్ల ద్వారా పౌరులకు అందుబాటులోకి తేవడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ ఇష్టాగోష్ఠి చర్చా కార్యక్రమంలో ఎన్నికల ప్రక్రియకు సంబంధించి పలువురు మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం చెప్పారు.






## యోగాను జీవితంలో ఒక భాగం చేసుకుందామని జగన్ పిలుపు

**ఆంధ్రప్రదేశ్** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా అట్టహాసంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో కోట్లాది మంది ప్రజలు ఉత్సాహంగా పాల్గొని యోగాసనాలు వేశారు. ఆరోగ్యం, శ్రేయస్సు పట్ల పెరుగుతున్న అవగాహనకు ఇది నిదర్శనం. యోగా కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాదని, అది మానసిక ప్రశాంతతకు, ఆధ్యాత్మిక వికాసానికి తోడ్పడే ఒక జీవన విధానమని ఈ దినోత్సవం మరోసారి చాటిచెప్పింది. వివిధ ప్రాంతాల్లో ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థలు, యోగా కేంద్రాలు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించాయి. పార్కులు, మైదానాలు, కమ్యూనిటీ హాళ్లు యోగా సాధకులతో కిటకిటలాడాయి. పిల్లల నుండి వృద్ధుల వరకు అందరూ తమ వంతుగా యోగా చేసి, దాని ప్రయోజనాలను అనుభవించారు. జగన్ మోహన్ రెడ్డి యోగా దినోత్సవ శుభాకాంక్షలు అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా వైసీపీ అధినేత, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ఆయన స్పందిస్తూ, యోగా ప్రాముఖ్యతను వివరించారు. ప్రశాంతతను పెంపొందించడానికి యోగా ఎంతగానో సహాయపడుతుందని" ఆయన పేర్కొన్నారు.

## యోగా దినోత్సవం భారత్‌కు లభించిన గొప్ప గౌరవం : పవన్ కల్యాణ్

**ఆంధ్రప్రదేశ్** అంతర్జాతీయ యోగా దినోత్సవం భారత్‌కు దక్కిన గొప్ప గౌరవం అని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. విశాఖపట్నం బీచ్ రోడ్డులో జూన్ 21న జరిగిన యోగాంధ్ర కార్యక్రమంలో ఆయన ఉత్సాహంగా పాల్గొన్నారు. లక్షల మంది జనసందోహం మధ్య జరిగిన ఈ వేడుక యోగా పరంపరలో ప్రత్యేకమైన ఘట్టంగా నిలిచింది. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ, ప్రపంచం మొత్తం యోగా వైపు చూపింది. భారత్ దీనికి మార్గదర్శి, అని గర్వంగా చెప్పారు. వేలాది సంవత్సరాల క్రితమే రుగ్వేదం యోగా విశిష్టతను వివరించిందని, ఇప్పుడు ప్రధాని నరేంద్ర మోదీ ప్రాభవంతో ఇది అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిందన్నారు. ప్రపంచ రికార్డు లక్ష్యంగా యోగాంధ్ర కార్యక్రమంయోగాంధ్ర కార్యక్రమం ద్వారా ఒక ప్రపంచరికార్డు నెలకొల్పడమే లక్ష్యమని పవన్ తెలిపారు. ప్రధాని మోదీ సమక్షంలో, సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఈ ఘనత సాధించగలమన్న నమ్మకం ఉంది అని చెప్పారు.
రాష్ట్ర ప్రతిష్ఠను ప్రపంచానికి చాటిచెప్పినట్టు భావిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజల స్పందన చూసి గర్వంగా ఉంది విశాఖ బీచ్ రోడ్డులో వేలాది మంది పాల్గొనడం యోగా పట్ల ప్రజల ఆకర్షణను చూపిందని పవన్ అన్నారు. ఇవాళ యోగా అంటే ప్రజల్లో నిజమైన ఆసక్తి కనిపిస్తోంది. ఇది మంచి పరిణామం, అని అభిప్రాయపడ్డారు. శారీరక, మానసిక ఆరోగ్యానికి యోగా ఎంతో మేలు చేస్తుందని, ప్రతి ఒక్కరూ దీన్ని దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలన్నారు. యువతలో ఆరోగ్య చైతన్యం పెరిగాలి యువత యోగా వైపు మొగ్గు చూపాలి. ఆరోగ్యం బాగుంటే దేశఅభివృద్ధికి బలమైన బుజ్జి కలుగుతుంది, అని పవన్ స్పష్టం చేశారు. చివరగా, యోగాను ఒక్కరోజు కాదు, జీవితాంతం అనుసరించాలి" అనే సందేశాన్ని ప్రజలకు పంపారు.

# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అరెస్టును ఖండించిన కేటీఆర్

>> **తెలంగాణలో** కేటీఆర్ ఆగ్రహం: ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అరెస్టును ఖండించిన కేటీఆర్, ఈ చర్య పూర్తిగా అప్రజాస్వామికం అని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి నిరంకుశంగా వ్యవహరిస్తున్నారని, ఇది దుర్మార్గమైన చర్య అని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వ అక్రమాలు, మంత్రుల అవినీతిని నిలదీస్తున్నందుకే బీఆర్ఎస్ నేతలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని కేటీఆర్ ఆరోపించారు. పనికిరాని కేసులతో బీఆర్ఎస్ నాయకుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయాలని చూస్తున్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమై, ప్రజల దృష్టిని మరల్చడానికే ఇలాంటి దారుణాలకు ఒడిగడుతున్నారు" అని కేటీఆర్ విమర్శించారు. ప్రజల సమస్యలపై ప్రశ్నిస్తున్న నేతలను అణచి యాలనే కుట్రల భాగమే అని వ్యాఖ్యానించారు. తమ నేతలపై ఎన్ని అక్రమ కేసులు బనాయించినా, అవి న్యాయస్థానాల్లో నిలబడే అవకాశం లేదని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని ఎలాంటి షరతులు లేకుండా తక్షణమే విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఎన్ని తప్పుడు కేసులు పెట్టినా ప్రజల పక్షాన తమ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. హరీశ్ రావు సంచలన వ్యాఖ్యలు: మరోవైపు మాజీ మంత్రి హరీశ్ రావు కూడా ఈ అరెస్టును తీవ్రంగాహరీశ్ రావు సంచలన వ్యాఖ్యలు: మరోవైపు మాజీ మంత్రి హరీశ్ రావు కూడా ఖండించారు. ఆయన్ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ ఎమర్జెన్సీ రోజులను గుర్తు చేస్తోందని హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌశిక్ రెడ్డి అరెస్టు ప్రభుత్వ కక్ష సాధింపు చర్యల్లో భాగమేనని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు.

# ఫోన్ ట్యాపింగ్ పై బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు

>> **తెలంగాణలో** సుప్రీంకోర్టు నుంచి ఊరట పొందిన ఆయనకు రాచమర్యాదలు" చేస్తున్నారని మండిపడ్డారు. ఇది కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య కుమ్మక్కును స్పష్టం చేస్తుందని ఆయన అన్నారు. కేసీఆర్, కేటీఆర్‌లను విచారించాలని డిమాండ్ బండి సంజయ్ సంచలన డిమాండ్ చేశారు. పెద్దాయన చెబితేనే ఫోన్ ట్యాపింగ్ చేశామని రాధాకిషన్‌రావు వాంగ్మూలం ఇచ్చిన నేపథ్యంలో మాజీ సీఎం కేసీఆర్‌కు నోటీసులిచ్చి విచారించాలి" అని బండి సంజయ్ స్పష్టం చేశారు. అంతేకాకుండా, సిరిసిల్ల కేంద్రంగా జరిగిన ఫోన్ ట్యాపింగ్‌లో కేటీఆర్‌ను కూడా విచారించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో దోషులను కాపాడే ప్రయత్నం జరుగుతోందని, దీని వెనుక కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఉన్నాయని ఆయన ఆరోపించారు. సీబీఐ దర్యాప్తునకు బదిలీ చేయాలని కోరిక ఈ కేసును తక్షణమే సీబీఐకి బదిలీ చేయాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రచారంలో ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి కూడా ఈ హామీ ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. కేంద్రానికి నేరుగా సీబీఐ విచారణ జరిపే అధికారం ఉంటే నిందితులను ఎప్పుడో చట్టప్రకారం శిక్షించేవాళ్లమని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కేసులో నిజమైన దోషులను బయటపెట్టి, బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ అంశంపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, దోషులకు శిక్ష పడే వరకు పోరాటం ఆగదని ఆయన అన్నారు.


# బిడ్డల్ని చంపి ప్రియుడితో

## పారిపోయే ప్లాన్ చేసిన ప్రియురాలు

**ఉత్తరప్రదేశ్** లోని రోడ్కలి గ్రామంలో చోటు చేసుకున్న ఈ ఘటన ప్రజలను తీవ్రంగా కుదిపేసింది. ముస్కాన్ అనే 24 ఏళ్ల మహిళ తన భర్త వసీం దూరంగా ఉండడం చూసుకొని జునైద్ అనే వ్యక్తితో వివాహేతర సంబంధాన్ని కొనసాగించిందని పోలీసులు వెల్లడించారు.హత్య పథకం: ముస్కాన్ తన ప్రియుడు జునైద్‌తో కలిసి ముందుగా హత్య పథకాన్ని సిద్ధం చేసింది. ముస్కాన్ అనే (24) ఏళ్ల మహిళకు వసీం అనే వ్యక్తితో కొన్నేళ్ల క్రితం వివాహం జరిగింది. వీళ్లిద్దరికి ప్రస్తుతం అర్హాన్, ఇనాయా అనే ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు. అయితే భర్త వసీం ఉద్యోగం నిమిత్తం చండీగఢ్‌లో ఉంటూ అప్పుడప్పుడూ ఇక్కడికి వచ్చి కుటుంబాన్ని కలిసి వెళ్తూ ఉంటాడు. భర్త ఇంటి పాటున ఉండకపోవడంతో భార్య ముస్కాన్ జునైద్ అనే వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకుంది. ప్రేమ కంటే పిల్లలూ అడ్డా? వివాహేతర సంబంధం కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతున్నప్పటికీ, ఇలా కాదని ఇద్దరూ కలిసి కొత్త జీవితం ప్రారంభిద్దాం అనుకున్నారు. కానీ అందుకు పిల్లలు అడ్డుగా ఉండడంతో వాళ్లని అడ్డు తొలగించు కోవాలనుకున్న ముస్కాన్, ప్రియుడు జునైద్‌లో కలిసి ఇద్దరు పిల్లలకు విషం ఇచ్చి హత్య చేసింది. పోలీసుల విచారణలో అసలు విషయం బయటపడింది: పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి మృతదేహాలను పోస్టుమార్టానికి పంపారు. . ఇద్దరు పిల్లల మృతిపై అనుమానం రావడంతో ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఈ కేసు విచారణలో పోలీసులు విస్తుపోయే నిజాలు తెలుసుకున్నారు. పిల్లల మరణంలో తల్లి ప్రమేయం ఉన్నట్లు గుర్తించారు. స్థానికంగా ఉన్న సీసీ కెమెరాల ఆధారంగా ముస్కాన్‌ను వెతికి పట్టుకున్న పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించినట్టు పోలీసులు తెలిపారు. హనీమూన్‌కు ప్లాన్ కూడా ఇంత ఘోరమైన పాపాన్ని చేసిన అనంతరం, ప్రియుడితో కలిసి ముస్కాన్ హనీమూన్‌కు వెళ్లేందుకు ప్లాన్ కూడా వేసుకున్నట్లు పోలీసుల గుర్తించారు. అయితే ఈ కేసులో పోలీసులు ఇప్పటికే ముస్కాన్‌ను అరెస్ట్ చేయగా ఆమె ప్రియుడు జునైద్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు.



# యోగాంధ్ర పై జగన్ విమర్శలు.. బాబు కౌంటర్



**విశాఖలో** యోగాంధ్రపై విమర్శలు: జగన్‌కు చంద్రబాబు ఘాటు కౌంటర్! రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన, గిన్నిస్ రికార్డు స్థాయిలో సాగిన యోగాంధ్ర కార్యక్రమంపై వైసీపీ అధినేత జగన్ చేసిన విమర్శలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. యోగాంధ్ర కార్యక్రమం కోసం ప్రజల డబ్బును వృథా చేస్తున్నారంటూ జగన్ చేసిన ఆరోపణలను చంద్రబాబు గట్టిగా తిప్పికొట్టారు. శనివారం విశాఖలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ విషయంపై స్పందించారు. "కొన్ని సందర్భాల్లో కొందరి గురించి మాట్లాడటం కూడా అనవసరం. రుషికొండ ప్యాలెస్ నిర్మాణం కోసం వందల కోట్ల రూపాయలు ఖర్చు చేసిన వ్యక్తులు ఇప్పుడు ఇలాంటి విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉంది" అని చంద్రబాబు ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వం ప్రజల సొమ్మును దుర్వినియోగం చేసిందని పరోక్షంగా ఆరోపిస్తూ, అలాంటి వారు యోగా వంటి ప్రజా శ్రేయస్సు కార్యక్రమాలను విమర్శించడం సరికాదని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రతిష్ఠను దెబ్బతీసేలా, కలుషితం చేసేలా ఎవరు ప్రయత్నించినా ఉపేక్షించేది లేదని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. ఇలాంటి భూతాన్ని (ప్రజలను తప్పుదోవ పట్టించే వారిని ఉద్దేశించి) ఎలా నియంత్రించాలో ప్రజలకు వివరించి వారిని చైతన్యపరుస్తాం" అని చంద్రబాబు తెలియజేశారు. ప్రభుత్వ కార్యక్రమాలను అడ్డుకోవాలని చూసే వారికి ప్రజలే బుద్ధి చెబుతారని పరోక్షంగా హెచ్చరించారు. ప్రజల శ్రేయస్సే లక్ష్యం: చంద్రబాబు ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, యోగాంధ్ర కార్యక్రమం ప్రజల ఆరోగ్యం, మానసిక ప్రశాంతత కోసం ఉద్దేశించినదని, దీనికి కేంద్ర ప్రభుత్వం కూడా తన వంతు సహకారం అందించిందని గుర్తుచేశారు. యోగాంధ్ర కార్యక్రమం కోసం కేంద్ర ప్రభుత్వం రూ.75 కోట్లు కేటాయించింది. ప్రజల శ్రేయస్సు కోసమే ఈ కార్యక్రమం చేపట్టాం" అని చంద్రబాబు వివరించారు. ప్రజల ఆరోగ్యం, మానసిక ప్రశాంతతకు యోగా ఎంతో మేలు చేస్తుందని, అలాంటి కార్యక్రమాలపై అనవసర విమర్శలు చేయడం మానుకోవాలని ఆయన హితవు పలికారు. యోగా కేవలం శారీరక వ్యాయామం కాదని, అది మానసిక ప్రశాంతతను, సానుకూల దృక్పథాన్ని పెంపొందిస్తుందని అన్నారు. ప్రజల ఆరోగ్యం, ఆనందమే ప్రభుత్వ ధ్యేయమని, అందుకు కృషి చేస్తుంటే అవాకులు చవాకులు పేలడం తగదని మండిపడ్డారు. గిన్నిస్ రికార్డు స్థాయిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ద్వారా చవాకులు పేలడం తగదని మండిపడ్డారు. గిన్నిస్ రికార్డు స్థాయిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ద్వారా రాష్ట్రానికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు వచ్చిందని, ఇది రాష్ట్ర ప్రతిష్ఠను పెంచిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఇటువంటి సానుకూల కార్యక్రమాలను రాజకీయం చేయడం తగదని, ప్రజలు గమనిస్తున్నారని హెచ్చరించారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, విమర్శలను పట్టించుకోకుండా తమ పనిని కొనసాగిస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు.

# నాలుగేళ్ల చిన్నారిని లాక్కెళ్లిన పులి..ఆచూకీ కోసం గాలింపు

**కోయంబత్తూరు** జిల్లా వాల్పరై వద్ద చోటుచేసుకున్న ఈ దారుణ ఘటన అందరి హృదయాలను కలిచివేస్తోంది. అడవిని ఆనుకుని ఉన్న టీ ఎస్టేట్ ప్రాంతాల్లో చిరుతపులుల బెడద ఉన్నప్పటికీ, ఇలా నడిరోడ్డుపై మనుషుల మధ్యకు వచ్చి ఓ నాలుగేళ్ల చిన్నారిని లాక్కెళ్లిన ఘటన స్థానికులను మాత్రమే కాదు, రాష్ట్రాన్ని కూడా భయభ్రాంతులకు గురిచేసింది. నాలుగు సంవత్సరాల పసి ప్రాయపు బాలిక రోష్నిని చిరుత తమ నోటితో పట్టుకుని అడవిలోకి లాక్కెళ్లిందన్న విషయం ఊహించడానికే భయంకరంగా ఉంది. తల్లిదండ్రుల ఆవేదన: తల్లిదండ్రులు టీ ఎస్టేట్‌లో పని చేసుకుంటున్నారు. తమ నాలుగేళ్ల చిన్నారిని ఇంటి ముందు ఆడుకోమని చెప్పి అక్కడికి కొద్ది దూరంలోనే పనుల్లో నిమగ్నమయ్యారు. ఇంతలో ఎక్కడ నుంచి వచ్చిందో ఏమో రాకాసి చిరుత పాపం ఆడుకుంటున్న చిన్నారిపై దాడి చేసింది. అంతటితో ఆగకుండా ఆ చిన్నారితో తన నోటితో కరుచుకొని అడవుల్లోకి లాక్కెళ్లింది. ఈ ఘటన వాల్పరైలో శుక్రవారం సాయంత్రం జరిగింది. నాలుగు సంవత్సరాల బాలికను చిరుతపులి లాక్కెళ్లిన ఘటన సాయంత్రం 4.30 గంటల ప్రాంతంలో కోయంబత్తూర్‌లోని వాల్పరై పట్టణానికి సమీపంలోని పచ్చమలై ఎస్టేట్‌లోని సౌత్ డివిజన్‌లో చోటు చేసుకుంది. చిన్నారి రోష్ని, జార్ఖండ్‌కు చెందిన టీ ఎస్టేట్ కార్మికుడు మనోజ్ కుండ్ కుమార్తె. అటవీ అధికారులు, పోలీసుల గాలింపు: పాపం బాలికకు ఏదైనా ఆనవాలు దొరికేలా గ్రామస్తులు, అటవీ శాఖ అధికారులు, పోలీసులంతా కలిసి గాలింపు చర్యలు చేపట్టారు. అయితే గంటల తరబడి ప్రయత్నించినప్పటికీ బిడ్డ ఆచూకీ లభించలేదు. దీంతో రోష్ని తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. టీ ఎస్టేట్‌లో పనిచేసేందుకు పాపం వారు గత ఆదివారమే పని కోసం జార్ఖండ్ నుండి వాల్పరైకి వచ్చారు. ఇంతలో తమ చిన్నారికి ఇలా జరిగింది. చిన్నారిపై దాడి చేసి లాక్కెళ్లిన పులి ఆమెను ఏం చేసి ఉంటుందో అని అంతా కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. ఈ ఘటనతో ఆ ప్రాంతమంతా విషాదఛాయలు అలుముకున్నాయి.



# రఘువంశీ హంతకులని పట్టించిన చిరిగిన రూ.10 నోటు



**రాజా రఘువంశీ హత్యకేసు** రోజురోజుకు మరింత మలుపులు తిరుగుతోంది. పెళ్లైన నెలలోపే భర్తను హత్య చేసి హవాలా వ్యవహారాల్లో కథ కేవలం ప్రేమ, ఘర్షణలకే పరిమితం కాదు అంతకుమించి క్రిమినల్ మైండ్ గేమ్ ఇది! చిరిగిన రూ.10 నోటుతో మారిన దర్యాప్తు దిశఇందోర్ నగరంలో దొరికిన ఓ చిరిగిన రూ.10 నోటు మేఘాలయ పోలీసుల దృష్టిని పూర్తిగా మళ్లించింది. ఇండోర్ చేరుకున్న షిల్లాంగ్ పోలీసు బృందం నిందితులకు వ్యతిరేకంగా ప్రతిరోజూ కొత్త ఆధారాలను సేకరిస్తోంది. ఇంతలో, రాజ్ కుష్వాహ్ వద్ద దొరికిన చిరిగిన రూ.10 నోటుపై షిల్లాంగ్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. రూ.10 సగం నోటును కనుగొన్న తర్వాత, హవాలా వ్యాపారానికి సంబంధించి పోలీసు దర్యాప్తు బృందాలు దానిపై దర్యాప్తు చేస్తున్నాయి. షిల్లాంగ్ పోలీస్ సిట్ సభ్యుడు ఎసిపి ఎస్ఎస్ సాంబా తన బృందంతో దర్యాప్తు కోసం ఇండోర్‌కు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమైన సమాచారం వెల్లడించారు. నిందితుడు రాజ్ కుష్వాహ్‌ను షిల్లాంగ్‌లో విచారించినప్పుడు, అతని నుంచి సగం 10 రూపాయల నోటు స్వాధీనం చేసుకున్నారు. ఇప్పుడు ఆ దిశగా దర్యాప్తు జరుగుతోందని అన్నారు. హవాలా వ్యవహారం తెర లేపిన మిస్టరీ హవాలా వ్యవహారంలో నోట్లను అరవై అరవై భాగాలుగా కట్ చేసి పంపడం సాధారణం. లక్షల కోట్ల రూపాయల విలువైన అక్రమ లావాదేవీలు చిరిగిన నోట్ల ద్వారా జరుగుతాయి. సీరియల్ నంబర్ ఉన్న నోటులో సగం భాగాన్ని డబ్బు పంపిన వ్యక్తికి, మిగిలిన సగం హవాలా డబ్బు అందుకున్న వ్యక్తికి ఇస్తారు. ఆ భాగం ఎవరి దగ్గర ఉందో, వారికి డబ్బు అందజేస్తారు. రాజ్ కుష్వాహ్ వద్ద దొరికిన సగం నోటు కూడా దర్యాప్తు దిశను మార్చడానికి ఇదే కారణం. రాజ్ కుష్వాహ్, సోనమ్ రఘువంశీ తోపాటు అతనితో సంబంధం ఉన్న వ్యక్తు లు హవాలా వ్యాపారంలో పాల్గొని ఉండవచ్చని పోలీసులు అను మాని స్తున్నారు. సంజ య్ వర్మ కాదు – అదే రాజ్ కుష్వాహ్ సోనమ్ ఫోన్ కాల్ రికార్డుల పరిశీలనలో మరో సంచలనం బయటపడింది. ఆమె ఫోన్‌లో సంజయ్ వర్మ పేరుతో సేవ్ చేసిన నంబర్ అసలు రాజ్ కుష్వాహాదని వెల్లడైంది. పెళ్లికి ముందు 39 రోజుల వ్యవధిలో ఏకంగా 234 సార్లు కాల్ చేసిందని వెల్లడించారు. అంతేకాదు ప్రతిరోజూ నాలుగు నుంచి ఐదుసార్లు కనీసం 30 నుంచి 60 నిమిషాలు మాట్లాడుకునేవారని కాల్ రికార్డులు చూపించారు పోలీసులు. ఓ పథకం ప్రకారం ఎవరికీ అనుమానం రాకుండా ఉండేందుకు సోనమ్.. రాజ్ నంబర్‌ను సంజయ్ వర్మ అని సేవ్ చేసుకుందన్నారు. సోనమ్ సీన్ – అనుమానాల వెల్లువ సోనమ్ రఘువంశీ ఒక వీడియోలో మాట్లాడుతూ, రాజాతో జీవితాన్ని గడపాల నుకున్నాను అని కన్నీటిపర్యంతమైంది. ఇది ఒక ఎమోషనల్ డ్రామాగా మారినప్పటికీ, ఆ వీడియో వెలువడిన తర్వాతే ఆమెపై ప్రజల్లో గాఢమైన అనుమానాలు మొదలయ్యాయి. రాజా తన స్నేహితుడితో ఈ విషయాన్ని చాలాసార్లు ప్రస్తావించాడు. పెళ్లికి ముందు మాత్రమే కాదు, ఆ తర్వాత కూడా సోనమ్ రాజాతో సరిగ్గా మాట్లాడలేదని అతను చెప్పాడు. పెళ్లికి ముందు ఇద్దరి మధ్య ఒక డ్రెస్ విషయంలో గొడవ జరిగింది. చివరికి, గొడవను ముగించడానికి, రాజా ఆ డ్రెస్‌ను సోనమ్‌కి కొనిచ్చాడు. ఇక, మే 11న రాజా రఘువంశీ, సోనమ్ వివాహం జరగ్గా సరిగ్గా నెల రోజులకు జూన్ 11న సోనమ్ తన భర్తను హత్య చేసినట్లు అంగీకరించింది. ఇక ఈ మర్డర్ కేసులో సోనమ్‌తో మరో నలుగురిని పోలీసులు ఇప్పటికే అరెస్ట్ చేశారు. దర్యాప్తు సందర్భంగా మృతుడు రాజా రఘువంశీ సోదరుడు విపిన్ రఘువంశీ కీలక డిమాండ్ చేశాడు. సోనమ్ చాలా తెలివైనది, ఆమె వెనుక ఒక పెద్ద వ్యక్తి పేరు ఉన్నందున ఆమెకు నార్కో పరీక్ష చేయాలని విపిన్ డిమాండ్ చేశారు.

# జర్నలిస్ట్ కృష్ణంరాజు

## పై పోలీసుల ప్రశ్నల వర్షం



**అమరావతి** మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలపై కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న జర్నలిస్టు కృష్ణంరాజు ను పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. కేసులో ఆధారాలు ఖరారు చేసేందుకు శుక్రవారం ఆయనను తుళ్లూరు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కి తరలించి మొదటి రోజు విచారణ జరిపారు.విచారణలో కృష్ణంరాజు బ్యాంకు ఖాతాల్లోకి వచ్చిన డబ్బుపై పోలీసు అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టారు. మీ ఖాతాలోకి ఈ మొత్తాలు ఎవరు జమ చేశారు? ఎందుకు చేశారు? ఈ లావాదేవీల వెనుక ఉన్న నేపథ్యం ఏమిటి? అంటూ పోలీసులు వరుస ప్రశ్నలు సంధించారు.ఆయన ఆదాయ మార్గాల వివరాలు అడిగితే.. నాకు తెలియదు, గుర్తులేదు అనే సమాధానాలతో తప్పించుకునే ప్రయత్నం చేశారని సమాచారం. మొత్తం 40కు పైగా ప్రశ్నలు అడిగినా, ఆయన నుంచి స్పష్టమైన సమాధానాలు రాలేదని పోలీసు వర్గాలు చెబుతున్నాయి. వ్యాఖ్యలకు వెనుక ప్రోద్బలం ఉందా? వివాదాస్పద వ్యాఖ్యలు చేయడానికి ఎవరైనా ప్రేరేపించారా? అన్న కోణంలోనూ పోలీసులు ఆరా తీశారు. ఆ వ్యాఖ్యల వెనుక మీకు ఏ ఆధారాలున్నాయి? అంటూ రుజువుల గురించి కూడా ప్రస్తావించారు. కానీ, కృష్ణంరాజు విచారణలో సహకరించడంలో వెనుకంజ వేసినట్లు తెలుస్తోంది.విచారణ సమయంలో కృష్ణంరాజు న్యాయవాది కూడా ఉన్నారు. శుక్రవారం రాత్రి వరకు సాగిన విచారణలో పోలీసులు ఆయన్ని ప్రశ్నించేందుకు సమయాన్ని పూర్తి స్థాయిలో వినియోగించారు. మరో రెండు రోజులు మంజూరైన నేపథ్యంలో ఈ రోజు, రేపు కూడా ఆయనను మరోసారి విచారించనున్నారు. కేసులో మరింత వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశముంది. పోలీసుల ప్రాథమిక అంచనాల ప్రకారం, ఆయన ఖాతాల్లో జరిగిన డబ్బుల చలామణి, అనుమానాస్పద వ్యాఖ్యల వెనుక ఉన్న వాస్తవాలను వెలికితీసేందుకు ఇదే సరైన సమయం.

# అస్వస్థత కు గురైన చెవిరెడ్డి

**ఆంధ్రప్రదేశ్** వైసీపీ నేత, చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మద్యం కుంభకోణం కేసులో రిమాం డ్ ఖైదీగా ఉన్న విషయం తెలిసిందే. బెంగళూ రులో అరెస్ట్ చేసిన సిట్ అధికారులు చెవిరెడ్డిని వి జయవాడకు తరలించి, ఏసీబీ కోర్టులో హాజరు పరిచి జూలై 1 వరకు రిమాండ్ తీసుకున్నారు. ఈ క్రమంలో చెవిరెడ్డి జైల్లో ఉండగా ఛాతీ నొప్పితో అస్వస్థతకు గురయ్యారు. వెంటనే జైలు అధి కారులు స్పందించి ఆయన్ని ఆసుపత్రికి తరలిం చారు. వైద్యులు ప్రాథమికంగా పరీక్షలు నిర్వహి ంచి, సాయంత్రం వరకు పర్యవేక్షణలో ఉంచాలని సూచించినట్లు సమాచారం. విచారణ సమయంలో చెవిరెడ్డి విచారణ అధికారులను ఎదుర్కొంటూ, వారిని ప్రశ్నలతో నిలదీసినట్టు తెలుస్తోంది. అధికారి అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వకుండా తనపై ఒత్తిడి తెస్తున్నారని చెవిరెడ్డి ఆరోపించారు. చదివిన డాక్యుమెంట్లపై సంతకాలు చేయమని ఒత్తిడి చేసారని, దానికి నిరసనగా వాటిని చించేసినట్లు సమాచారం. ఇదే అంశాన్ని ఆయన న్యాయస్థానంలోనూ ప్రస్తావించారు. తాను విచారణకు పూర్తిగా సహకరించడానికి సిద్ధంగా ఉన్నా, అప్రతిష కలిగించే విధంగా అరెస్ట్ చేశారని న్యాయమూర్తికి విన్నవించారు. సిట్ అధికారులు తమ దర్యాప్తులో భాగంగా చెవిరెడ్డి, వెంకటేష్ నాయుడుల విచారణ ఫుటేజీని ఏసీబీ కోర్టుకు సమర్పించారు. అయితే చెవిరెడ్డి ఆరోపణలతో విచారణ ప్రక్రియపై నూతన దృష్టి కేంద్రీకరించింది. వైద్యులు పూర్తిస్థాయిలో ఆరోగ్య పరీక్షలు అనంతరం చెవిరెడ్డికి అవసరమైన చికిత్సపై తుది నిర్ణయం తీసుకోనున్నారు. కేసు స్వరూపం, రాజకీయ ప్రాధాన్యత నేపథ్యంలో ఈ వ్యవ హారంపై రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తికర చర్చ జరుగు తోంది.



# నేడు టెస్ట్ మ్యాచ్ కు వాన ఆటంకం?

**ఇంగ్లాండ్** తో హెడింగ్లీ వేదికగా జరుగుతున్న ఐదు టెస్టుల సిరీస్‌లోని మొదటి మ్యాచ్‌లో తొలి టెస్టులో టీమిండియా అద్భుతమైన ఆరంభాన్ని అందుకుంది. యువ ఓపెనర్లు యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్ శతకాలతో అలరించగా, మిడిలార్డర్‌లో రిషభ్ పంత్ ఫైర్‌ఇన్నింగ్స్‌తో మైలురాళ్లను అధిగమించాడు. తొలి రోజు ఆట ముగిసే సమయానికి భారత్ 359/3తో భారీ స్కోరు నమోదు చేసి మ్యాచ్‌పై దాదాపుగా పట్టును సంపాదించింది. అయితే, రెండో రోజు ఆటపై వాతావరణం ప్రశ్నార్థకంగా మారింది. వర్ష ముప్పు కలవరపెడుతోందా? జూన్ 21, శనివారం నాడు ఆట సజావుగా సాగుతుందా లేదా అనే ప్రశ్న అభిమానులని కుదిపేస్తోంది.

# పాములను లెక్కించాలి.. సీఎం మోహన్ యాదవ్



**మధ్యప్రదేశ్** రెండు రోజుల క్రితం భోపాల్ జూలోకి పరిశోధన కోసం తీసుకువచ్చిన కింగ్ కోబ్రాఅనారోగ్యంతో చనిపోవడం, ఈ వ్యూహానికి గట్టి ఎదురుదెబ్బగానే భావిస్తున్నారు. ఈ పాము ద్వారా పాముల వాతావరణానికి సంబంధించిన కొన్ని గణాంకాలను సేకరించాలని అధికారులు ఆశించారు. పెరుగుతున్న పాము కాట్లు మధ్యప్రదేశ్‌లో ప్రతి ఏడాది పాము కాటుకు చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారు. పాము కాటు వల్ల మృతిచెందిన వారికి నష్టపరిహారం ఇవ్వడం కూడా ప్రభుత్వానికి భారంగానే మారింది. దీంట్లో స్కాములు కూడా జరుగు తున్నాయి. అటవీ ప్రాంతం ఎక్కువ కావడంతో అక్కడ మరణాలు అధిక సంఖ్యలో చోటుచేసుకుంటున్నాయి. అయితే పాము కాటు మృతుల సంఖ్యను తగ్గించేందుకు మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ ఓ ప్లాన్ వేశారు. కింగ్ కోబ్రాలను మధ్యప్రదేశ్‌లో పెంచాలని ఆయన భావించారు. ఆ కోబ్రాలు ఉంటే.. చిన్న విషనాగులు పారిపోతాయని ఆయన ప్లాన్ వేశారు. దీనిలో భాగంగా కర్నాటకలోని మంగళూరు జూ నుంచి కొన్ని రోజుల క్రితం ఓ కింగ్ కోబ్రాను పట్టుకువచ్చారు. దాన్ని భోపాల్ జూలో ఉంచారు. కానీ జూన్ 18వ తేదీన అది ఎన్‌క్లోజర్‌లోనే చనిపోయింది. కర్నాటక జూకు టైగర్‌ను ఇచ్చి.. అక్కడ నుంచి తెచ్చిన కింగ్ కోబ్రా చావడంతో మధ్యప్రదేశ్ ప్లాన్ కాస్త వికటించినట్లు తెలుస్తోంది. కుదిరే విషయమేనా ..రాష్ట్రంలో ఎన్ని విష సర్పాలు ఉన్నాయో లెక్కించాలని కూడా మధ్యప్రదేశ్ సీఎం ఆదేశించారు. కానీ వాస్తవానికి ఇది కుదిరే విషయం కాదు. పాముల్ని లెక్కించే విధానం ఇప్పటి వరకు లేదు. గతంలో ఎవరూ చేయలేదు కూడా. ఒకవేళ కింగ్ కోబ్రాలు మధ్యప్రదేశ్‌లో బ్రతకగలిగితే, వాటి వల్ల చిన్న దూరం అయ్యే అవకాశం ఉందని ప్రభుత్వం ప్లాన్ వేసింది. చిన్న పాములను కింగ్ కోబ్రా తినేస్తే కొంత వరకైనా పాము కాటు సమస్యల బయటపడే అవకాశం ఉంటుందని ప్రభుత్వం ఆలోచించింది.

# మళ్లీ ప్రబలుతున్న కరోనా




**భారతదేశంలో** కోవిడ్ మళ్లీ విశ్వరూపం చూపిస్తోంది కోవిడ్ మహమ్మారి ప్రపంచవ్యాప్తంగా మళ్లీ తన విశ్వరూపాన్ని చూపించేలా చేస్తోంది. ఐదేళ్ల క్రితం తీవ్ర ప్రభావం చూపిన కరోనా క్రమంగా తగ్గుముఖం పట్టినప్పటికీ వేర్వేరు వేరియంట్లతో వ్యాపిస్తూనే ఉంది. ప్రస్తుతం వైద్యరంగంలో చికిత్స, వాక్సిన్లు అందుబాటులోకి రావడంతో త్వరగానే కరోనా నుంచి రోగులు ఉపసమనం పొందుతున్నారు. మళ్లీ ప్రస్తుతం భారత్లో కొత్త వేరియేషన్ వ్యాప్తి చెందుతోంది. దీంతో ప్రజలు మళ్ళీ అప్రమత్తం కావాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. కేసుల పెరుగుదల గమనించబడుతోంది సుమారు రెండు నెలల క్రితం కొన్ని ప్రాంతాల్లో స్వల్పంగా కరోనా కేసులు వెలుగు చూశాయి. అనంతరం క్రమంగా పెరుగుదల కనిపి స్తోంది. ముందుగా కేవలం పదుల సంఖ్యలో ఉన్న కరోనా కేసులు ప్రస్తుతం వేల సంఖ్యకు చేరాయి. అందుతున్న అధికారిక గణాంకాల ప్రకారం ప్రతి రోజు సుమారు 6 వందల నుంచి వెయ్యి మంది వరకు కరోనా బారిన పడుతున్నారు. మృతుల సంఖ్య తక్కువగానే ఉన్నప్పటికీ మరోసారి జాగ్రత్తలు తీసుకోవాల్సిన పరిస్థితలు కనిపిస్తున్నాయి. కేరళ, గుజరాత్, పశ్చిమ బెంగాల్తో పాటు ఢిల్లీలో కరోనా కేసుల సంఖ్య అత్యధికంగా ఉంటోంది. కరోనా ఆరోగ్యపరమైన ప్రభావాలు కరోనా వల్ల శరీరంలో వివిధ అవయవాల పైన ప్రభావం చూపుతుందని వైద్యులు పేర్కొంటున్నారు. గతంలో వచ్చిన కరోనా చాలామందిని గుండెపోటుకు గురయ్యేలా చేస్తోంది. వీటివల్ల చాలామంది మరణించారు. ముఖ్యంగా యువత ఎక్కువగా గుండెపోటుకు గురౌతున్నారు. దీనికి కారణంగా గతంలో కరోనా సోకడం కూడా ఒక కారణంగా పరిశోధనల్లో తేలింది. కొందరికి ఊపరితిత్తులు, కర్ణభేరి, నరాలు వంటివి దెబ్బతిన్నాయి. మరికొంతమందికి కిడ్నీలపై కూడా ప్రభావం చూపినట్లు తెలుస్తోంది. కోవిడ్ లక్షణాలు కరోనా వైరస్ వ్యక్తి శరీర ప్రతిస్పందనను బట్టి మారుతూ ఉంటుంది. కొంతమందికి తేలికపాటి లక్షణాలు ఉన్నప్పటికీ మరికొంతమందికి అధిక సమస్యలు కలిగిస్తోంది. జ్వరం, గొంతుమంట, ముక్కు దిబ్బడ, వాసన, రుచి కోల్పోవడం, శరీర నొప్పులు, తలనొప్పి, ఛాతిలో ఒత్తిడి, పొడి దగ్గు వంటివి సాధారణ లక్షణాలు కరోనా సోకినప్పుడు కలుగుతుంటాయి. తీవ్రమైన లక్షణాలు ఇక తీవ్రమైన లక్షణాల విషయానికి వస్తే.. శ్వాస ఆడకపోవడం, నిద్రలేమి సమస్య, చర్మం రంగు మారడం, గుండెలో తీవ్రమైన నొప్పిగా అనిపించడం వంటివి కలుగుతుంటాయి. శరీరవ్యవస్థపై కోవిడ్ ప్రభావం కోవిడ్ వైరస్ మొదటిగా శ్వాస కోస వ్యవస్థపైన దాడి చేస్తుంది. ఆ తర్వాత ముక్కు, నోరు, కళ్ల ద్వారా ప్రవేశించి ఊపిరితిత్తుల వరకు చేరుతుంది. అప్పటి నుంచి శ్వాస కోసం ఇబ్బందులను కలిగించేలా చేస్తుంది. దీనివల్ల న్యుమోనియా, హైపోక్సియా వంటి సమస్యలను తీసుకువస్తుంది. కోవిడ్ వైరస్ రక్తంలో ప్రవేశించిన వెంటనే రక్తం గడ్డ కట్టి ప్రమాదం ఎక్కువగా ఉంటుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. దీనివల్ల గుండెకు రక్తనాళాలలో గడ్డ కట్టడం వల్ల హార్ట్ ఎటాక్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. నరాల, జీర్ణవ్యవస్థపై ప్రభావం కరోనా వైరస్ వల్ల ఎక్కువగా నరాలపైన తీవ్ర ప్రభావం చూపిస్తుంది. ముఖ్యంగా తలనొప్పి, రుచి, వాసన కోల్పోవడం వంటివి జరుగుతాయి. దీర్ఘకాలిక మెమోరీలాస్ వంటివి కూడా ఏర్పడతాయని వైద్యులు పేర్కొంటున్నారు. ఇక జీర్ణవ్యవస్థపైన ప్రభావం కారణంగా వాంతులు, విరేచనాలతో పాటు ఆకలి తగ్గిపోవడం వంటివి జరుగుతాయి. అలాగే కాలేయం వంటి వాటిపైన తీవ్రమైన ప్రభావాన్ని చూపిస్తుంది. కోవిడ్ తీవ్ర రూపంలో ఉంటే కచ్చితంగా కిడ్నీల పనితీరుపైన ప్రభావం చూపిస్తుందని పేర్కొంటున్నారు. ఇక కీళ్లనొప్పులు దీర్ఘకాలికంగా ఉండవచ్చు. జాగ్రత్తలు తీసుకోవడం అత్యవసరం కరోనా సోకిన తరువాత చికిత్స తీసుకోవడం కంటే ఆ వైరస్ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవడమే ఉత్తమమని వైద్యులు పేర్కొంటున్నారు. బయటకు వెళ్లినప్పుడు తప్పనిసరిగా మాస్క్ లు ధరించాలి. బయట విక్రయించే ఆహార పదార్థాలను తీసుకోకుండా ఇంట్లో వండిన భోజనాన్ని వేడిగా ఉన్నప్పుడే తినాలి. భోజనానికి ముందు చేతులు శుభ్రంగా రెండు మూడు సార్లు సబ్బు రాసి కడుక్కోవాలి. వీలైనంత ఎక్కువగా పండ్లు, పండ్ల రసాలు తీసుకోవాలి. స్వల్ప వ్యాయామాన్ని ప్రతిరోజూ చేయడానికి ప్రయత్నించాలి. వీలైతే సుమారు అరగంటకు తక్కువ కాకుండా ఉదయం పూట నడకను కొనసాగించాలి. మద్యపానం, ధూమపానం, గుట్కాల సేవనం వంటి వాటికి దూరంగా ఉండాలి. పరీక్షలు మరియు చికిత్స కరోనాకు సంబంధించిన ఏవైనా లక్షణాలు కనిపిస్తే వెంటనే కోవిడ్ నిర్ధారణ పరీక్షలను చేసుకోవాలి. ప్రస్తుతం ప్రతి మెడికల్ షాపులో కోవిడ్ టెస్ట్ కిట్లు లభిస్తున్నాయి. వీటి ద్వారా తమకు సోకింది సాధారణ వైరసా, లేక కోవిడ్ వచ్చిందా? అన్న నిర్ధారణ చేసుకోవాలి.




## ట్రంప్ ఆహ్వానాన్ని తిరస్కరించా - మోడీ

భారత ప్రధాని నరేంద్ర మోదీ భువనేశ్వర్ పర్యటన సందర్భంగా చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. ఒడిశాలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తైన సందర్భంగా జరిగిన సభలో మాట్లాడిన మోదీ,రెండు రోజుల క్రితం అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ నాకు కాల్ చేశారు. అమెరికాకు రావాలని ఆహ్వానించారు. కానీ నేను ఆ ఆహ్వానాన్ని సున్నితంగా తిరస్కరించాను. ఎందుకంటే నాకు జగన్నాథుడి పుణ్యభూమికి రావాల్సిన బాధ్యత ఉంది" అని చెప్పారు.రాష్ట్ర అభివృద్ధికి రూ.18,600 కోట్ల ప్రాజెక్టుల ప్రారంభం ఈ సందర్భంగా ప్రధాని మోదీ ఒడిశా అభివృద్ధి కోసం రూ.18,600 కోట్ల విలువైన 105 ప్రాజెక్టులను ప్రారంభించారు. రవాణా, విద్యుత్, పరిశ్రమలు, మౌలిక సదుపాయాల రంగాలలో ఈ ప్రాజెక్టులు రాష్ట్రానికి ఊపిరిలేకుండా అభివృద్ధి చేకూరుస్తాయని చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని పెట్టుబడులు ఒడిశాకు తీసుకొచ్చేందుకు కేంద్రం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు.జగన్నాథుని భక్తిగా ప్రధాని మాటలు పూరీ జగన్నాథుని పట్ల తన భక్తిని మరోసారి స్పష్టంగా చాటిన ప్రధాని మోదీ,ఇక్కడి పుణ్యభూమిలో నన్ను చూసే ప్రతి వ్యక్తి ఆశీర్వాదం నాకు కావాలి. ఇది నా అదృష్టంగా భావిస్తున్నాను," అన్నారు. దేశం ప్రయాణిస్తున్న అభివృద్ధి మార్గంలో ఒడిశా కూడా భాగస్వామిగా మారాలని, ఇందుకోసం బీజేపీ ప్రభుత్వం నిబద్ధతతో పని చేస్తుందని తెలిపారు. ప్రధాని సందేశం రాష్ట్ర ప్రజల్లో విశేష స్పందన తెచ్చుకుంది.

# నేడు 191 దేశాల్లో యోగా డే ఈవెంట్లు



జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా భారత్ ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈసారి యోగా డే 10వ వార్షికోత్సవంగా నిర్వహించనుండగా, 191 దేశాల్లో ఈ వేడుకలు జరగనున్నాయి. భారత సాంస్కృతిక సంబంధాల మండలి తెలిపిన వివరాల ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా 1,300 నగరాల్లో 2,000కి పైగా ఈవెంట్లు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు.ఇస్లామాబాద్‌లో కూడా యోగా కార్యక్రమం ప్రత్యేకంగా పాకిస్తాన్‌లోని ఇస్లామాబాద్‌లో కూడా యోగా డే కార్యక్రమం జరగనున్నట్టు ఐసీసీఆర్ వెల్లడించింది. సాంస్కృతిక పరంగా సహకారంతో పాటు ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించేందుకు యోగా వేడుకలు ప్రపంచ వ్యాప్తంగా జరగడం గర్వకారణమని అధికారులు తెలిపారు. ప్రతీ దేశంలో భారత రాయబార కార్యాలయాలు, యోగా సంస్థల సహకారంతో ఈకార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించనున్నారు. యోగా గురువుల పర్యవేక్షణతో భారత్లో ప్రత్యేక కార్యక్రమాలు యోగా డే సందర్భంగా భారత్‌లో జరిగే కార్యక్రమాలను 15 దేశాలకు చెందిన 17 మంది యోగా గురువులు పర్యవేక్షించనున్నారు. వారంతా ఇప్పటికే ఇండియాకి చేరుకొని వివిధ నగరాల్లో యోగా శిబిరాలకు నేతృత్వం వహిస్తున్నారు. ఇది యోగా వైశ్వికతను, భారత సంప్రదాయాల మహత్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పే అవకాశంగా కేంద్రం భావిస్తోంది. ఇదిలా ఉండగా విశాఖలో భారీ స్థాయిలో యోగాంధ్ర పేరుతో జూన్ 21న ప్రధానమంత్రి మోదీ ఆధ్వర్యంలో ప్రత్యేక వేడుకలు జరగనున్న విషయం తెలిసిందే.

# హెచ్ఐవీ వ్యాధికి కొత్త ఇంజెక్షన్




హెచ్ఐవీ వ్యాధి ని అదుపు చేసే ఇంజెక్షన్ అందుబాటులోకి వచ్చింది. ఈ ఇంజెక్షన్‌ను ఏడాదికి రెండుసార్లు తీసుకుంటే సరిపోతుంది. ఇప్పటి వరకు ఈ వ్యాధిని అదుపులో పెట్టడానికి రోజూ ట్యాబ్లెట్లు వేసుకోవాల్సి వస్తోంది. దీనికి బదులు ఇంజెక్షన్‌ను ఆవిష్కరించడం ఆసక్తికర పరిణామమని, ఈ వ్యాధి వ్యాప్తిని నిరోధించడానికి వీలుకలుగుతుందని ఔషధ రంగ నిపుణులు పేర్కొంటున్నారు. ప్రపంచ వ్యాప్తంగా చూస్తే ఏటా 13 లక్షల హెచ్ఐవీ కొత్త కేసులు నమోదవుతున్న విషయాన్ని నిపుణులు గుర్తు చేస్తున్నారు.ఈ వ్యాధిగ్రస్తుల కోసం లెనకాపవిర్ అనే ఔషధ ఇంజెక్షన్‌ను బహుళ జాతి ఔషధ సంస్థ గిలీడ్ సైన్సెస్ ఆవిష్కరించింది. దీన్ని యెజ్టుగో అనే బ్రాండుపై విక్రయించనుంది. హెచ్ఐవీ వ్యాధి ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందకుండా ఈ ఇంజెక్షన్ నిరోధిస్తుందని, పెద్దలు పిల్లలపై నిర్వహించిన పరీక్షల్లో ఈ విషయం నిర్ధారణ అయినట్లు గిలీడ్ సైన్సెస్ వెల్లడించింది. ఆఫ్రికా దేశాల్లో ఔషధ పరీక్షలు నిర్వహించగా 99.9 సమర్థత కనిపించినట్లు పేర్కొంది. హెచ్ఐవీ వ్యాప్తి రోధించడంలో సమర్థత లెనకాపవిర్ జనరిక్ ఇంజెక్షన్‌ను ఉత్పత్తి చేసి, తక్కువ ఆదాయాలు గల 120 దేశాల్లో విక్రయించటానికి గిలీడ్ సైన్సెస్ గత ఏడాదిలో 6 ఫార్మా కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకుంది. ఈ కంపెనీలు లెనకాపవిర్ జనరిక్ ఇంజెక్షన్ అందుబాటులోకి తీసుకురావడానికి కొంత సమయం పడుతుంది.తాత్కాలికంగా 20 లక్షల డోసుల పంపిణీ 20 లక్షల డోసుల ఇంజెక్షన్‌ను పంపిణీ చేయడానికి గిలీడ్ సైన్సెస్ సిద్ధమైంది. ఈ మేరకు ఐక్యరాజ్యసమితికి చెందిన గ్లోబల్ ఫండ్, యూఎస్ ప్రభుత్వానికి చెందిన పెప్‌ఫార్ కార్యక్రమంతో ఒప్పందాలు కుదుర్చుకుంది. కానీ పెప్‌ఫార్ కార్యక్రమానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిధుల కేటాయింపు తగ్గించారు. దీంతో ఈ ఇంజెక్షన్‌ను కొనుగోలు చేసే వ్యవహారం పెండింగ్‌లో పడింది. తక్కువ ధర లక్ష్యంగా - జనరిక్ ఇంజెక్షన్ ఈ ఇంజెక్షన్ ఖర్చే మింగుడుపడని అంశంగా ఉంది. అమెరికాలో ఒక వ్యక్తి, ఒక ఏడాదిలో రెండుసార్లు ఈ ఇంజెక్షన్ చేయించుకునేందుకు అయ్యే ఖర్చు 28,218 డాలర్లు (సుమారు రూ.24.40 లక్షలు) కావడం గమనార్హం. ఈ ఖర్చును అభివృద్ధి చెందిన దేశాల్లోని ప్రజలు కూడా భరించలేరనే ఆందోళన వ్యక్తమవుతోంది. మనదేశంలో ఈ ఇంజెక్షన్ ఎప్పుడు అందుబాటులోకి వస్తుందో, దాని ధర ఎంత ఉంటుందో స్పష్టత లేదు. ఈ ఇంజెక్షన్ ధర తగ్గించేందుకు కసరత్తు చేస్తున్నట్లు గిలీడ్ సైన్సెస్ వెల్లడించింది.అమెరికా నిధుల కేటాయింపులో కోత కార్యక్రమానికి అమెరికా మాజీ అధ్యక్షుడు ట్రంప్ నిధుల కేటాయింపులో కోత వేయడం వల్ల కొన్ని ప్రాజెక్టులు మరియు కొనుగోళ్లు తాత్కాలికంగా నిలిపివేయబడ్డాయి. హెచ్ఐవీ నివారణలో సరికొత్త దారులు తెరుచుకున్నాయి.ఇంజెక్షన్ రూపంలో చికిత్స అందుబాటులోకి రావడం వల్ల ఔషధ భద్రత, వినియోగంలో సరళత, వ్యాధి వ్యాప్తి తగ్గింపు గా సాధ్యపడే అవకాశముంది. ధర తగ్గితే, ప్రపంచవ్యాప్తంగా వాడకంలో విస్తృతి సాధ్యమే.

# ప్రమాదం తర్వాత భారీగా ఎయిర్ ఇండియాకు తగ్గిన బుకింగ్‌లు




గత వారం అహమ్మదాబాద్ విమానాశ్రయంలో జరిగిన ఎయిర్ ఇండియా ఘోర విమాన ప్రమాదం తర్వాత ప్రయాణికులు జర్నీ అంటేనే భయపడుతున్నారు. ఈ నేపథ్యంలోనే దేశీయ, అంతర్జాతీయ మార్గాల్లో ఎయిర్ ఇండియా విమానాల బుకింగ్‌లు దాదాపు 20 శాతం మేర తగ్గాయి. ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ టూర్ ఆపరేటర్స్ అధ్యక్షుడు రవి గోస్సైన్ ఈ కీలక వివరాలను వెల్లడించారు. ప్రమాదం తర్వాత ఎయిర్‌లైన్ సగటు ఛార్జీలు కూడా ఎనిమిది నుండి 15 శాతం తగ్గాయని ఆయన అన్నారు. అయినప్పటికీ బుకింగ్స్ ఏ మాత్రం పెరగలేదని చెప్పుకొచ్చారు. ప్రయాణికులు విమానాల జర్నీపై అంతగా ఆసక్తి చూపడం లేదని తెలిపారు. ఈ విమాన ప్రమాదం తర్వాత విదేశాలకు వెళ్లే ప్రయాణికుల్లో తగ్గుదల కనిపించింది. ఎందుకుంటే వారు బుకింగ్ చేసుకునేందుకు అంతగా ఆసక్తి చూపడం లేదు.అంతర్జాతీయ బుకింగ్‌లు దాదాపు 1822 శాతం తగ్గాయి దీంతో అంతర్జాతీయ బుకింగ్‌లు దాదాపు 1822 శాతం, దేశీయ బుకింగ్‌లు 1012 శాతం తగ్గాయని చెబుతున్నారు. అయితే భవిష్యత్తులో పరిస్థితుల్లో మార్పులు వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇది తాత్కాలికమేనని ఫీచర్లో బుకింగ్ లు పెరుగుతాయని విశ్వసిస్తున్నామని, పరిస్థితులు చక్కబడతాయని భావిస్తున్నామని గోస్సైన్ తెలిపారు. కీలకమైన ఎయిర్ ఇండియా రూట్లలో ఛార్జీలు కూడా సర్దుబాటు చేశామని చెప్పుకొచ్చారు.ఛార్జీల తగ్గింపు దేశీయ రంగాలలో టికెట్ ధరలు సగటున ఎనిమిది నుండి 12 శాతం తగ్గాయన్నారు. ఇండిగో, అకాసా వంటి బడ్జెట్ క్యారియర్‌లతో ఎయిర్ ఇండియా నేరుగా పోటీ పడుతుందని విశ్వసిస్తున్నట్లు తెలిపారు. అంతర్జాతీయ మార్గాల విషయానికి వస్తే.. యూరప్ ఆగ్నేయాసియాకు ఛార్జీలు 1015 శాతం తగ్గాయని ఆయన అన్నారు. అయినా బుకింగ్ పెరుగుదల కనపడటం లేదని తెలిపారు. గత వారంలో అంతర్జాతీయంగా ప్రయాణాన్ని రద్దు చేసుకున్న వారి 1518 శాతం పెరిగిందని తెలిపారు. దేశీయంగా ఎనిమిది నుండి 10 శాతం ఈ సంఖ్య పెరిగిందని తెలిపారు ఎటువంటి భద్రతా సమస్యలు లేదు అయిన్పటికే రీబోయే రోజుల్లో బుకింగ్ లు మరింతగా పెరుగుతాయన్నారు. ఎయిర్ ఇండియా విమానంలో వ్యవస్థాపరంగా ఎటువంటి భద్రతా సమస్యలు లేదని..ఈ విషయాన్ని దీబిడిత అధికారులు తెలిపారన్నారు. ఎయిర్ ఇండియా అంతర్జాతీయ భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ఉందని నిర్ధారించారని చెప్పుకొచ్చారు. ఎయిర్ ఇండియా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, మేనేజింగ్ డైరెక్టర్ కాంప్‌బెల్ విల్సన్ మీడియాతో మాట్లాడుతూ.. ప్రజలకు భరోసా ఇచ్చారు.ప్రజలలో విమానయానం పట్ల భయం పెరిగింది అన్ని ఎయిర్ ఇండియా విమానాలు, ముఖ్యంగా బోయింగ్ 787, ఎగరడానికి సురక్షితంగా ఉన్నాయన్నారు. ఎయిర్ ఇండియా బోయింగ్ 787 విమానాలపై ముందు జాగ్రత్తగా తనిఖీలను పూర్తి చేసాము. ఈ విమానం అవసరమైన అన్ని భద్రతా ప్రమాణాలను పాటిస్తున్నట్లు దీబిడిత బహిరంగంగా ప్రకటించింది. అయినప్పటికీ కూడా దర్యాప్తు తర్వాత ఎయిర్ ఇండియా విమానాలను ముందు జాగ్రత్త చర్యగా బయలు దేరే ముందు అన్ని తనిఖీలను కొనసాగిస్తుందని తెలిపారు.గత వారం జూన్ 12న.. 242 మంది ప్రయాణికులు, ఎయిర్ ఇండియా సిబ్బందితో లండన్ వెళ్తున్న ఎయిర్ ఇండియా 171 విమానం అహ్మదాబాద్‌లో కూలిపోయింది. మేఘనానిగర్ ప్రాంతంలో టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ఈ విమానం మెడికల్ కాలేజీ క్యాంపస్‌లోకి దూసుకుపోయింది. విమానంలో ఉన్న ఒకరు తప్ప అందరూ ప్రమాదంలో మరణించగా.. క్యాంపస్‌లోకి దూసుకెళ్లడంతో మెడికోలు 29 మంది కూడా మరణించారు. ఈ ప్రమాదం వలన ప్రజలలో విమానయానం పట్ల భయం పెరిగింది. ఎయిర్‌లైన్‌పై నమ్మకం తిరిగి వచ్చేందుకు కొన్ని వారాల నుంచి నెలలు పట్టే అవకాశం ఉంది. టూరిజం మరియు విమానయాన రంగాల్లో ఇది తాత్కాలిక వెనుకడుగు కావొచ్చు. కానీ సంస్థలు భద్రతాపరమైన విశ్వాసాన్ని కలిగిస్తే మరియు ప్రయాణాల పట్ల ప్రయాణికులలో భరోసా పెంచితే మళ్లీ స్థిర స్థితికి వచ్చే అవకాశం ఉంది.

# యూనిఫైడ్ పింఛను పథకంపై సందేహాలు, సంకటస్థితి




కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ తరువాత కచ్చితమైన పింఛను ఇచ్చేందుకు ఉద్దేశించిన యూనిఫైడ్ పింఛను పథకం పై అనేక సందేహాలు ముసురుకున్నాయి. యూపీఎస్ లో చేరాలని సూచిస్తున్న కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులకు సరైన స్పష్టత ఇవ్వడం లేదు. ఈ స్థితిలో తెలుగు రాష్ట్రాల్లోని 12 వేల మందికి పైగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు ఆందోళనలో ఉన్నారు. పూర్తి పింఛను కు కనీస సర్వీసు, ముందస్తు ఉపసంహరణ (విత్ డ్రా)లపై ఆంక్షలు, బెంచ్‌మార్క్ కార్పస్ నిధి తదితరాలపై స్పష్టమైన వివరణలు లేకపోవడంతో ఉద్యోగులు పెద్దగా ఆసక్తి చూపడంలేదు. 25 సంవత్సరాల సర్వీసు తప్పనిసరి 2004 తరువాత కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో చేరిన వారు.. ప్రస్తుత జాతీయ పింఛను పథకం (ఎన్‌పీఎస్)లో కొనసాగాలా? లేక కొత్తగా తీసుకువచ్చిన యూపీఎస్‌లో చేరాలా? అనే విషయమై సంకటస్థితి నెలకొంది. ఒకసారి యూపీఎస్‌లో చేరితే తిరిగి ఎన్‌పీఎస్‌లోకి వెళ్లే అవకాశాన్ని కేంద్రం తొలగించింది. యూపీఎస్‌లో చేరేందుకు ఈ నెల 30ని చివరి తేదీగా నిర్ణయించడంతో ఉద్యోగులంతా ఈ నెల 28లోగా ఆప్షన్ ఇవ్వాలని సంబంధిత ఎకౌంట్స్ అధికారులు గడువు విధించారు.పూర్తి పింఛనుకు అవసరమైన అర్హతలు యూపీఎస్‌లో చేరిన ఉద్యోగులకు పదవీ విరమణ అనంతరం వేతనంలో సగం మొత్తం పింఛనుగా (దీన్నే పూర్తి పింఛనుగా వ్యవహరిస్తారు) రావాలంటే కొన్ని నిబంధనలు పేర్కొంది. కనీసం 25 ఏళ్ల సర్వీసు పూర్తిచేయాలి. ఉద్యోగి, యజమాని వాటా నిధులు ఒక్కనెల కూడా పొరపాటు లేకుండా నిరంతరాయంగా పీఎఫ్ఆర్‌డీఏ వద్ద జమ కావాలి. 25 ఏళ్ల కన్నా తక్కువ సర్వీసుతో పదవీ విరమణ చేసినా, స్వచ్ఛంద పదవీ విరమణ చేసినా ఆ మేరకు పింఛనులో కోత పడుతుంది. కార్పస్ నిధి నుంచి ఒక్క రూపాయి కూడా పాక్షిక ఉపసంహరణ (విత్ డ్రా) చేయకూడదు. ఉద్యోగి డిఫాల్ట్ ఇన్వెస్ట్‌మెంట్ ఆప్షన్ ఎంపిక చేసుకోవాలి. ఈ నిబంధనలన్నీ పాటిస్తేనే పూర్తిపింఛను వస్తుంది. అయితే యూపీఎస్‌లో పింఛను అర్హత పొందేందుకు కనీసం పదేళ్ల సర్వీసు పూర్తిచేసి ఉండాలి.విత్ డ్రా చేసినట్లయితే యూపీఎస్‌లో చేరిన ఉద్యోగులు వేతనం నుంచి 10 శాతం కార్పస్‌నిధికి జమ చేస్తే.. కేంద్రం 18 శాతం జమ చేస్తుంది. ఈ మొత్తాన్ని ఎన్‌పీఎస్‌లో పెట్టుబడి పెడతారు. అవసరాల కోసం నిధిని ఉపసంహరించుకునే అవకాశమిచ్చినా, అలా నగదు విత్ డ్రా చేస్తే.. పింఛను తగ్గుతుంది.విత్ డ్రా చేయకపోతే ఉదాహరణకు.. ఒక ఉద్యోగి రిటైరయ్యే నాటికి మూలవేతనం, డీఏ కలిపి రూ.45 వేలు ఉండి.. అతడు ఒక్క రూపాయి కూడా వెనక్కు తీసుకోకుంటే నెలకు రూ.22,500 పింఛను వస్తుంది. విత్ డ్రాల ద్వారా బెంచ్‌మార్క్ కార్పస్ నిధికి ఎంత తక్కువైతే.. పింఛను లెక్కింపులో ఆ మేరకు కోత తప్పదు. ఒకవేళ కార్పస్ నిధి కన్నా ఖాతాలో ఎక్కువ సొమ్ము ఉంటే.. పీఎఫ్ఆర్‌డీఏ ఆ మొత్తాన్ని ఉద్యోగి బ్యాంకు ఖాతాలో జమ చేస్తుంది.ప్రోత్సాహక చెల్లింపులు - గ్రాట్యుటీతో పాటు పదవీ విరమణ సమయంలో ఉద్యోగులకు గ్రాట్యుటీతో పాటు ఒకేసారి చెల్లింపు కింద.. ప్రతి ఆరునెలలకోసారి చివరి వేతనంలో పదోవంతు నగదు ఇవ్వనుంది. కనీసం పదేళ్ల సర్వీసు పూర్తిచేసిన వారికే ఈ ప్రోత్సాహకం అందుతుంది. అంటే పదేళ్ల సర్వీసు పూర్తి చేసిన ఉద్యోగికి.. ఆరునెలలకు ఒకటి చొప్పున లెక్కిస్తే మొత్తం 20 నెలలు అవుతుంది.నెలకు 1/10 వంతు వేతనం చొప్పున 20 నెలల మొత్తాన్ని ఆ ఉద్యోగికి ఒకేసారి చెల్లిస్తారు. ఉదాహరణకు ఒక ఉద్యోగి చివరి వేతనం రూ.68,850 ఉంటే.. 1/10 వంతు రూ.6885 అవుతుంది. అతడు 15 సంవత్సరాల సర్వీసు పూర్తిచేశారనుకుంటే.. ఆరు నెలలకు ఒక నెల చొప్పున 15 ఏళ్లకు 30 నెలలు అవుతుంది. ఆ ఉద్యోగికి ఏకమొత్తంగా 306885 చొప్పున రూ.2,06,550 చేతికి అందుతాయి.స్పష్టతల లోపం - ఉద్యోగుల భవిష్యత్తుపై సందేహాలు ఎంత వేతనంతో ఎంత పెన్షన్ వస్తుందో ముందే అంచనా లేదు. విత్ డ్రా, తక్కువ సర్వీసు, డిఫాల్ట్ ఇన్వెస్ట్‌మెంట్ ఎంపిక వంటి నిబంధనలపై సందేహాలు. కేంద్రం నుంచి స్పష్టత రాకపోవడం ఉద్యోగుల్లో అసంతృప్తికి దారితీస్తోంది.

## డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ అనంతరం యువకుడి ఆత్మహత్య

మద్యం సేవించి వాహనం నడుపుతూ ఓ యువకుడు పోలీసులకు పట్టుబడ్డాడు. డ్రంక్ అండ్ డ్రైవ్ నేరమని, కోర్టుకు హాజరై జరిమానా చెల్లించాలని పోలీసులు సూచించారు. దీంతో భయాందోళనకు గురైన యువకుడు ఇంటికి వెళ్లి ఉరివేసుకున్నాడు. ఈ విషాదకర సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలో శుక్రవారం చోటుచేసుకుంది.వివరాల ప్రకారం.. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం జిల్లా ముదిగొండకు చెందిన ఇరుకు గోపి(25) ఏడాది క్రితం ఖమ్మం ప్రాంతానికి చెందిన ఓ యువతిని ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. భార్య కొత్తగూడెంలో నర్సింగ్ చదువుతుండడంతో పట్టణంలో అద్దె ఇంట్లో ఉంటూ ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నాడు. ఇటీవల మద్యం తాగి బండి నడుపుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడ్డాడు. ఈ నెల 19న పోలీసులు అతనికి ఫోన్ చేసి డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుకు సంబంధించి కోర్టుకు హాజరు కావాలని సూచించారు.పోలీసుల ఒత్తిడితోసమయానికి గోపి రాకపోవడంతో పోలీసులు మరోసారి ఫోన్ చేశారు. కోర్టుకు వచ్చి ఫైన్ కట్టకపోతే జైలుకు వెళ్లాల్సి వస్తుందని హెచ్చరించారు. దీంతో భయాందోళనకు గురైన గోపి తన తండ్రికి ఫోన్ చేసి విషయం చెప్పాడు. ఆ తరువాత భార్యను కళాశాల వద్ద దింపి ఇంటికి వచ్చి.. దూలానికి ఉరేసుకుని చనిపోయాడు. కాగా, తన భర్త మరణానికి ట్రాఫిక్ పోలీసులే కారణమని గోపి భార్య పోలీసులకు ఫిర్యాదు చేశారు.దూలం ఉరేసుకుని ఆత్మహత్య భార్యను కళాశాలలో దింపి వచ్చిన గోపి ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో దూలానికి ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఇది జూన్ 21వ తేదీన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలో జరిగింది. ఏడాది క్రితం ఖమ్మం ప్రాంతానికి చెందిన యువతిని ప్రేమించి గోపి వివాహం చేసుకున్నాడు. భార్య కొత్తగూడెంలో నర్సింగ్ చదువుతుండడంతో, అక్కడే అద్దె ఇంట్లో నివాసముంటూ గోపి ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు.పునరావృతం కాకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల నిర్వహణపై శిక్షణ, మార్గదర్శకాలు రూపొందించాల్సిన అవసరం. వ్యక్తిగత మానసిక స్థితి, కుటుంబ పరిస్థితులు గుర్తుంచుకొని వ్యవహరించాల్సిన అవసరం ఉంది.

## బ్రిటన్ ఎయిర్‌బేస్‌లోని సైనిక విమానాలపై పాలస్తీనా దాడి



బ్రిటన్ వైమానిక స్థావరంలోకి చొరబడి సైనిక విమానాలను ధ్వంసం చేసేందుకు ప్రయత్నించి పాలస్తీనా అనుకూలవాదుల కోసం పోలీసులు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై ఉగ్రవాద నిరోధక పోలీసు అధికారులు దర్యాప్తు చేపట్టారు. పటిష్ఠ భద్రతా వ్యవస్థను దాటుకుని వీరు రాయల్ ఎయిర్‌ఫోర్స్ బేస్‌లోకి ఎలా ప్రవేశించారు? అనేదానిపై బ్రిటన్ మిలటరీ సమీక్షిస్తోంది. బ్రిటన్ రక్షణ శాఖ ఈ ఘటనను తీవ్రంగా ఖండించింది.ఇంత దుస్సాహసం ఎలా చేయగలిగారు? ఇజ్రాయెల్ ను విపరీతంగా ద్వేషించే, పాలస్తీనా అనుకూలవాదులు ఈ దుస్సాహసానికి ఒడిగట్టారు. సెంట్రల్ ఇంగ్లాండ్‌లోని రాయల్ ఎయిర్‌ఫోర్స్ స్థావరంలోకి చొరబడి, రెండు సైనిక విమానాలపై దాడి చేశారు. అక్కడితో ఆగకుండా టర్బైన్ ఇంజిన్స్‌పై ఎరుపు రంగు పెయింట్ చల్లారు. క్రౌబార్‌లతో మరింత నష్టం కలిగించారు. విమానాల్లో ఇంధనం నింపడానికి, ఇతర రవాణా అవసరాల కోసం బ్రిటన్ మిలిటరీ ఈ రెండు విమానాలను ఉపయోగిస్తోంది. తమ వర్గానికి చెందిన ఇద్దరు వ్యక్తులు ఆక్స్‌ఫర్డ్‌షైర్‌లోని బ్రిజ్ నార్టన్ ఎయిర్ బేస్‌లోకి చొరబడి వాయేజర్ జెట్‌లను ధ్వంసం చేసినట్లు పాలస్తీనా యాక్షన్ గ్రూప్ అంగీకరించింది. ఎలక్ట్రిక్ స్కూటర్లతో ఎయిర్‌ఫోర్స్ స్థావరంలోకి చొరబడ్డ నిందితులు విమానాలకు నష్టం కలిగించిన వెంటనే అక్కడ నుంచి పరారయ్యారు. రన్‌వేపైనా పెయింట్ వేసినట్లు, పాలస్తీనా పతాకాన్ని అక్కడ వదిలివెళ్లినట్లు పాలస్తీనా యాక్షన్ గ్రూప్ తెలిపింది.ఇజ్రాయెల్ కు బ్రిటన్ సహకారం! గాజాపై ఇజ్రాయెల్ దాడులను బ్రిటన్ బహిరంగంగా ఖండించిన ప్పటికీ, పరోక్షంగా ఆ దేశానికి మద్దతిస్తూనేఉందని పాలస్తీనా అనుకులవాదులు ఆరోపిస్తున్నారు. సైనిక సరకులను పంపడం, గాజాపై నిఘా విమానాలను ఎగురవేయడం, అమెరికా ఇజ్రాయెల్ యుద్ధ విమానాలకు ఇంధనం నింపడం వంటి చర్యలను బ్రిటన్ కొనసాగిస్తోందని విమర్శిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే బ్రిటన్ సైనిక విమానాలను ధ్వంసం చేసినట్లు పాలస్తీనా యాక్షన్ గ్రూప్ ఎక్స్‌లో పోస్టు చేసింది. గాజాలో మారణహోమానికి, మధ్యప్రాశ్చంలో యుద్ధ నేరాలకు బ్రిటన్ పాల్పడుతోందని విమర్శించింది.దర్యాప్తు ముమ్మరం సైనిక స్థావరంలోకి ఆ ఇద్దరు నిందితులు ఎలా ప్రవేశించారన్న దానిపై దర్యాప్తు చేపట్టినట్లు బ్రిటన్ పోలీసువర్గాలు వెల్లడించాయి. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. బ్రిటన్ రక్షణ శాఖ ఈ ఘటనను తీవ్రంగా ఖండించింది. భద్రతను సమీక్షిస్తోంది. బ్రిటన్ గాజాపై ఇజ్రాయెల్ దాడులను బహిరంగంగా ఖండించినా, ప్రత్యక్షంగా మద్దతు ఇస్తోందని పాలస్తీనా అనుకూలవాదులు ఆరోపిస్తున్నారు. వాయేజర్ జెట్‌లు ఇజ్రాయెల్‌కు సైనిక సప్లైలు, నిఘా, ఇంధనం నింపే పనులకు ఉపయోగించబడుతున్నాయని వారు ఆరోపించారు. ఈ నేపథ్యంలో జెట్‌లపై దాడి చేసినట్లు గ్రూప్ ఒక ఎక్స్ పోస్ట్ ద్వారా తెలిపింది. బ్రిటన్ రక్షణ శాఖ ఈ దాడిని తీవ్రంగా ఖండించింది. స్థావరాల భద్రతా మౌలిక సదుపాయాలను సమీక్షిస్తున్నట్లు తెలిపింది. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు జరగకుండా సాంకేతిక భద్రత, శారీరక పర్యవేక్షణను మరింత పటిష్టం చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు.

# ట్రంప్‌కు పాకిస్థాన్ నోబెల్ శాంతి బహుమతికి ప్రతిపాదన

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కు 2026లో నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాలని పాకిస్థాన్ ప్రతిపాదించింది. ఇటీవల భారత్ పాక్ మధ్య ఏర్పడిన సంఘర్షణలను తన నిర్ణయాత్మక దౌత్యంతో నివారించి, గొప్ప నాయకత్వాన్ని ప్రదర్శించిన ట్రంప్ ఇందుకు అర్హుడని పేర్కొంది. ట్రంప్ నిజమైన శాంతి నిర్మాత అని ప్రశంసలు కురిపించింది. కాగా పాక్ నోబెల్ శాంతి ప్రతిపాదనను వైట్‌హౌస్ ప్రతినిధి అన్నా కెల్లీ ధ్రువీకరించారు. ట్రంప్ తననితాను శాంతిదూత"గా అభివర్ణించుకుంటూ, భారత్‌పాక్ మధ్య తాను యుద్ధాన్ని ఆపినవాడిని పదేపదే చెప్పుకుంటున్నారు. అయితే, భారత అధికారులు ట్రంప్ వాదనలను ఖండిస్తూ, అటువంటి పాత్ర ఏమీ లేదని స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వయంగా ట్రంప్ పాత్రను ఖరారు చేయలేమని స్పష్టం చేశారు. ఇటీవల డొనాల్డ్ ట్రంప్‌తో పాక్ ఆర్మీ చీఫ్ ఆసీమ్ మునీర్ భేటీ అయిన సంగతి తెలిసిందే. అయితే నోబెల్ శాంతి బహుమతిని ప్రతిపాదించిన తర్వాతే మునీర్‌కు ట్రంప్ విందు ఇచ్చినట్లు తెలుస్తోంది.ట్రంప్ గొప్పలు:యుద్ధాన్ని నేనే ఆపేశా"ఇండియాపాకిస్థాన్ ల మధ్య పెరిగిన ఘర్షణలను తనే స్వయంగా ఆపినట్లు డొనాల్డ్ ట్రంప్ పదేపదే చెప్పుకుంటున్నారు. అయితే ట్రంప్ వాదనలను మొదటి నుంచి భారత అధికారులు ఖండిస్తూనే ఉన్నారు. చివరికి భారత ప్రధాని కూడా భారత్‌పాక్ ఘర్షణలు ఆగడంలో ట్రంప్ పాత్ర ఏమీ లేదని స్వయంగా తెలిపారు. అయినప్పటికీ ట్రంప్ ఏమాత్రం మారడం లేదు.నాకు నోబెల్ ఎందుకు ఇవ్వరు?" - ట్రంప్ వేదన శుక్రవారం ట్రంప్ స్వయంగా తనకు నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాలని వ్యాఖ్యానించారు. ట్రంప్ ఈ విధంగా నోబెల్ శాంతి బహుమతి గురించి అడిగిన వెంటనే, పాకిస్థాన్ అతని పేరును నామినేట్ చేయడం గమనార్హం.నేను భారత్ పాక్ యుద్ధాన్ని ఆపాను. డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, రువాండాల మధ్య శత్రుత్వాన్ని అంతం చేశాను. సెర్బియాకొసావో యుద్ధాన్ని, రష్యా ఉక్రెయిన్ యుద్ధాన్ని, ఇజ్రాయెల్ ఇరాన్ ఘర్షణలను ఆపడానికి ప్రయత్నిస్తున్నాను. ఈ విధంగా నేను ప్రపంచ శాంతి కోసం ఎంతో కృషి చేశాను. నాకు ఇప్పటికే 45 సార్లు నోబెల్ శాంతి బహుమతి వచ్చి ఉండాలి. కానీ నేను ఏం చేసినా, ఎంత చేసినా నాకు నోబెల్ ఇవ్వరు. ఎందుకంటే వారు కేవలం ఉదారవాదులకు మాత్రమే దానిని ఇస్తారు అని డొనాల్డ్ ట్రంప్ అన్నారు.ఇది ఆఫ్రికాకు గొప్ప రోజు" - ట్రంప్ ఆనందం కాంగోరువాండాల మధ్య దశాబ్దాలుగా హింసాత్మక రక్తపాతం జరుగుతోంది. ఇది ఎంతో మంది పౌరుల మరణాలకు దారితీసింది. ఇది ఇతర యుద్ధాల కన్నా చాలా పెద్దది. కానీ నేడు ఆ రెండు దేశాల మధ్య అద్భుతమైన ఒప్పందాన్ని ఏర్పాటుచేశాం. ఇందుకు నాకు చాలా ఆనందంగా ఉంది. ఇరుదేశాల ప్రతినిధులు ఇప్పుడు ఒప్పంద పత్రాలపై సంతకం చేసేందుకు వాషింగ్టన్‌కు రానున్నారు. ఇది ఆఫ్రికాకు, ప్రపంచం మొత్తానికి గొప్ప రోజు. అయితే నేను ఇలాంటివి ఎన్ని చేసినా నోబెల్ శాంతి బహుమతి లభించద్దు అని ట్రంప్ నైరాశ్యం వెలిబుచ్చారు. కాంగోరువాండా మధ్య దశాబ్దాల హింసకు ముగింపు వచ్చింది. ఇది ప్రపంచానికి గొప్ప రోజు. రెండు దేశాల మధ్య ఒప్పందం వాషింగ్టన్‌లో సంతకం అవుతోంది. ఇది నా కృషి ఫలితం" అని పేర్కొన్నారు.

# మళ్లీ సిట్ విచారణకు హాజరైన మాజీ డీఎస్పీ ప్రణీత్ రావు

రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ డీఎస్పీ ప్రణీత్ రావు శనివారం మరోసారి ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణకు హాజరయ్యారు. అధికారులు ఆయన వాంగ్మూలాన్ని నమోదు చేసుకుంటున్నారు. ముఖ్యంగా, 2023 నవంబర్ 15వ తేదీన ఒకేరోజు ఏకంగా 650 ఫోన్లను ట్యాప్ చేశారన్న ఆరోపణలపై సిట్ అధికారులు ప్రణీత్ రావును కూలంకషంగా ప్రశ్నిస్తున్నట్లు సమాచారం.మూడోసారి విచారణకు హాజరు ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు భారతదేశానికి తిరిగి వచ్చిన తర్వాత, ప్రణీత్ రావు వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావడం ఇది మూడోసారి. మావోయిస్టులతో సంబంధాలున్నాయనే నెపంతో రాజకీయ నాయకుల ఫోన్ నంబర్లను పంపించి, రివ్యూ కమిటీ నుంచి అనుమతి పొందిన తర్వాతే ఈ ఫోన్లను ట్యాప్ చేసినట్లు సిట్ దర్యాప్తులో గుర్తించింది. ఇదే అంశంపై ప్రభాకర్ రావును కూడా సిట్ అధికారులు ఇప్పటికే పలుమార్లు విచారించారు.ఈ కేసులో విచారణ ఎదుర్కొంటున్న అధికారులు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేస్తున్నారు. పలు పరస్పర విభేదాలు, ప్రభుత్వ అగ్రనాయకుల ప్రమేయంపై అనుమానాలు సిట్ దృష్టిలో ఉన్నట్లు సమాచారం.ఫోన్ ట్యాపింగ్ వెనుక రాజకీయ ఉద్దేశ్యాలు ఉన్నాయా?

# గొయ్యి తవ్వి కోడలిని పూడ్చి పెట్టి.. ఆపై లేచిపోయిందని ప్రచారం

హర్యానాలోని ఫరీదాబాద్ లో అత్యంత దారుణమైన సంఘటన వెలుగుచూసింది. అదనపు కట్నం కోసం భర్త, అత్తమామలు కలిసి ఓ మహిళను దారుణంగా హత్య చేశారు. మురుగు కాల్వ కోసమని గొయ్యి తవ్వి కోడలు మృతదేహాన్ని అందులో పూడ్చిపెట్టారు. ఆపై కోడలు ఎవరితోనో లేచిపోయిందని ప్రచారం చేశారు. రెండేళ్ల క్రితం వివాహం జరగగా.. అదనపు కట్నం కోసం వేధించడంతో ఏడాది పాటు సదరు వివాహిత పుట్టింట్లోనే ఉండిపోయింది. ఆ తర్వాత కొంత సొమ్ము ముట్టజెప్పి అత్తింట్లో దిగబెట్టగా.. అత్తింటి వారు ఈ ఘోరానికి పాల్పడ్డారు. మృతురాలి సోదరి ఫిర్యాదుతో రెండు నెలల తర్వాత ఈ ఘోరం వెలుగులోకి వచ్చింది.రెండు నెలల తర్వాత వెలుగు చూసిన హత్య ఈ ఘటనలో దారుణ హత్యకు గురైన వివాహిత తనూ మృతదేహాన్ని శుక్రవారం గొయ్యిలో నుంచి పోలీసులు వెలికితీశారు. మృతదేహం కుళ్లిపోవడంతో హత్య జరిగి సుమారు రెండు నెలలకు పైనే అయి ఉంటుందని చెప్పారు. ఈ దారుణ ఘటనకు సంబంధించి తను భర్త, అత్తమామలు, మరో దగ్గరి బంధువుతో సహా నలుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తనూ అత్తింటివారితో నివసించిన ఇంటి పక్కనే ఉన్న ప్రభుత్వ స్థలంలో కొత్తగా వేసిన కాంక్రీట్ కింద ఈ మృతదేహాన్ని కనుగొన్నారు. సుమారు రెండు నెలల క్రితం మురుగునీటి కాలువ నిర్మాణం కోసం ఆ ప్రాంతంలో గొయ్యి తవ్వినట్లు స్థానికులు పోలీసులకు తెలిపారు. వివాహం తరువాత వెంటనే ప్రారంభమైన వేధింపులు ఫరీదాబాద్‌లోని రోషన్ నగర్ కు చెందిన అరుణ్‌కు, షికోహాబాద్ కు చెందిన తనూకు సుమారు రెండేళ్ల క్రితం వివాహం జరిగింది.ఏదో తేడాగా ఉందని కొందరికి అనిపించినా, ఇంత ఘోరం జరుగుతుందని ఊహించలేదు" అని తనూ పొరుగింటి వ్యక్తి చెప్పారు. వివాహం జరిగిన తర్వాత కొద్ది నెలలకే అత్తింట్లో తనూకు వేధింపులు మొదలయ్యాయని ఆమె సోదరి ఆరోపించారు. తన సోదరిని అత్తింటివారు బంగారం, డబ్బు కోసం మానసికంగా, శారీరకంగా వేధించడం మొదలుపెట్టారని చెప్పారు. తమ కుటుంబం శక్తిమేర వారి డిమాండ్లను తీర్చినా, వేధింపులు ఆగలేదని ఆమె కన్నీటిపర్యంతమయ్యారు. వేధింపులు తాళలేక పెళ్లయిన కొద్ది నెలలకే తను మాతో పాటు పుట్టింట్లో ఏడాదికి పైగా ఉంది. చివరకు మళ్లీ అత్తింటికి పంపించాక, మళ్లీ చిత్రహింసలు మొదలయ్యాయి. మాతో ఫోన్‌లో కూడా మాట్లాడనిచ్చే వారుకాదు" అనిప్రీతివాపోయారు. ప్రజలవ్యాకులం–ఊహించ లేని విషాదం గొయ్యి తవ్వడం చూశాం, మురుగునీటి కోసమని చెప్పారు. తర్వాత తనూకనిపించక పోవడం ఆశ్చర్యంగా అనిపించింది".ఇంత ఘోరం చేస్తారని కలలో కూడా ఊహించలేదు" అని పలువురు పొరుగువారు వ్యాఖ్యానించారు. కుటుంబ సభ్యులు పోలీసులపై చర్యలు ఆలస్యం చేశారన్న ఆరోపణలు గుప్పిస్తున్నారు. మా ఫిర్యాదుల్ని చాలా వారాల పాటు పట్టించుకోలేదు" అని తనూ సోదరి ప్రీతి వాపోయారు.

వార్త

మనస్సును స్వాధీనపరచుకున్నవాడికి తన మనస్సే బంధువు. మనస్సును జయించలేని వాడికి మనస్సే ప్రబల శత్రువులాగా ప్రవర్తిస్తుంది.

- భగవద్గీత

# కుబేర మూవీ చూస్తూ ఎమోషనల్ అయిన ధనుష్!




తమిళ స్టార్ ధనుష్, కుబేర సినిమాతో మరోసారి తన నటనా ప్రతిభను మెరిసించారు. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో అక్కినేని నాగార్జునతో కలిసి ఆయన చేసిన ఈ సినిమా ప్రేక్షకుల మనసులను తాకింది. థియేటర్లలో పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతున్న ఈ చిత్రం, ధనుష్ ను వ్యక్తిగతంగా ఎంతో భావోద్వేగానికి గురి చేసింది. చెన్నైలోని ఓ థియేటర్‌లో తన కుమారుడితో కలిసి కుబేర ను వీక్షించిన ధనుష్, స్క్రీన్‌పై తన బిచ్చగాడి పాత్రను చూసి భావోద్వేగానికి లోనయ్యారు. ప్రేక్షకుల మాదిరిగానే, ధనుష్ కూడా కథలో ఒక భాగంగా మారిపోయినట్టు కనిపించారు. ఆ సమయంలో ఆయన ఎమోషనల్ అయ్యారన్న విషయం అక్కడి ప్రేక్షకులకు స్పష్టంగా తెలిసింది. బిచ్చగాడిగా నటించిన ధనుష్ వినూత్న ప్రయోగం ఇప్పటివరకు అనేక విభిన్న పాత్రల్లో కనిపించిన ధనుష్, ఈసారి పూర్తిగా కొత్తగా బిచ్చగాడి పాత్రలో నటించారు. ఆయన నటన, మేకోవర్, డైలాగ్స్ ప్రేక్షకుల హృదయాలను తాకుతున్నాయి. తమిళంతో పాటు తెలుగులోనూ ఈ సినిమా మంచి స్పందనను తెచ్చుకుంటోంది. నాగార్జునధనుష్ ల కాంబినేషన్‌కు ఫ్యాన్స్ ఫిదా ఈ సినిమాలో నాగార్జున, ధనుష్ ఎవరు అసలు హీరో అనే దానిపై ఫ్యాన్స్ మతిపోయేలా ఉన్నారు. ఇద్దరి పాత్రలు ప్రేక్షకులపై గాఢమైన ప్రభావం చూపుతున్నాయి. దర్శకుడు శేఖర్ కమ్ముల కథను ఎలా నెరపార్చారన్నదే ఇప్పుడు ఇండస్ట్రీలో చర్చకు మారింది. కథే హీరో అనిపించే కుబేర కుబేర సినిమాకు కథే అసలైన హీరోగా నిలుస్తోంది. సామాజిక అంశాలను చర్చకు తెచ్చిన ఈ చిత్రం భావోద్వేగాలు, నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ధనుష్ నటనకు ఈ సినిమా మరో మైలురాయి అనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఈ సినిమాతో ధనుష్ మరోసారి తన నటనలో ఉన్న లోతును చూపించారు. ప్రేక్షకుల నుంచి వస్తున్న స్పందన చూసిన ఆయన ఆనందంతో పాటు భావోద్వేగానికి లోనయ్యారు.

# ఫిట్ ఇండియా కపుల్ అవార్డు రకుల్‌ప్రీత్ సింగ్ దంపతులకు




ప్రముఖ సినీ నటి రకుల్ ప్రీత్ సింగ్ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఒక శుభవార్తను పంచుకున్నారు. జూన్ 21న జరుపుకున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం నాడు తమకు ఫిట్ ఇండియా కపుల్త్ అవార్డు లభించినట్లు శనివారం వెల్లడించారు. ఈ ప్రత్యేకమైన రోజున ఇటువంటి అరుదైన గుర్తింపు పొందడం పట్ల ఆమె అమితానందం వ్యక్తం చేశారు. ప్రజలను యోగా సాధన వైపు ప్రోత్సహించే కార్యక్రమంలో పాలుపంచుకోవడం పట్ల ఆమె గర్వంగా ఉందని రకుల్ పేర్కొన్నారు. ఈ అవార్డు రకుల్ ప్రీత్ సింగ్ ఆమె భర్త జాకీ భగ్నానిల ఫిట్‌నెస్ నిబద్ధతకు, యోగా పట్ల వారికున్న ఆసక్తికి దర్పణం పడుతుంది. ఈ గుర్తింపు ఇతరులకు కూడా యోగాను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకునేలా ప్రేరణనిస్తుందని ఆమె ఆకాంక్షించారు. యోగా పట్ల రకుల్ ఆనందం, సందేశం ఈ సందర్భంగా రకుల్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ, ప్రపంచ యోగా దినోత్సవం రోజున ఈ అవార్డు దక్కించుకోవడం మాకు ఎంతో గర్వంగా ఉంది. ప్రజలను యోగావైపు ఆకర్షితులను చేయడంలో భాగం కావడం ఆనందంగా ఉంది" అని తెలిపారు. ఆమె వ్యాఖ్యలు యోగా పట్ల ఆమెకున్న నిజమైన అభిమానాన్ని, దాని ప్రయోజనాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలనే ఆమె తపనను ప్రతిబింబిస్తాయి. ఆధునిక జీవనశైలిలో ఫిట్‌నెస్ ఎంత ముఖ్యమో రకుల్ ఎప్పుడూ చెబుతుంటారు. యోగా అనేది కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాదని, అది మానసిక ప్రశాంతతకు, ఒత్తిడిని తగ్గించుకోవడానికి కూడా సహాయపడుతుందని ఆమె నమ్ముతారు. అందుకే ఆమె తన అభిమానులను, ప్రజలను యోగాను సాధన చేయమని నిరంతరం ప్రోత్సహిస్తుంటారు. ఖరీదైన జిమ్‌లు అక్కర్లేదు: రకుల్ సందేశం ఫిట్‌నెస్ సాధించడానికి ఖరీదైన జిమ్‌లు లేదా ప్రత్యేకమైన పరికరాలు అవసరం లేదని రకుల్ స్పష్టం చేశారు. ఆమె ఈ విషయంపై మాట్లాడుతూ, ఎలాంటి ఫ్యాన్సీ జిమ్ములు అవసరం లేదు. మీరు మీ ఇంట్లోనే యోగాతో ఫిట్‌గా మారొచ్చు" అని వ్యాఖ్యానించారు. ఈ మాటలు యోగాను సామాన్య ప్రజలకు మరింత చేరువ చేస్తాయి. చాలా మంది జిమ్‌లకు వెళ్లడానికి సమయం లేదా డబ్బు లేక ఫిట్‌నెస్ పట్ల నిరక్ష్యం చేస్తుంటారు. అలాంటి వారికి రకుల్ సందేశం ఒక స్ఫూర్తిగా నిలుస్తుంది. యోగా అనేది ఎక్కడైనా, ఎప్పుడైనా సులభంగా ఆచరించవచ్చని ఆమె తెలిపారు. దీని ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పొందవచ్చని ఆమె సూచించారు. ఉదయం నిద్రలేవగానే లేదా సాయంత్రం ఇంటికి వచ్చాక కొన్ని నిమిషాలు యోగాకు కేటాయించడం ద్వారా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని రకుల్ ఉద్బోధించారు. యోగా ద్వారా శరీర సౌలభ్యం, మానసిక ఏకాగ్రత, ఒత్తిడి తగ్గడం వంటి ప్రయోజనాలు ఉంటాయని ఆమె పేర్కొన్నారు.

# కేరళ క్రైమ్ ఫైల్స్ - 2 ( జియో హాట్ స్టార్) సినిమా రివ్యూ!




నిగూఢమైన నేరాలను ఛేదించే దర్యాప్తు థ్రిల్లర్‌లకు మలయాళ చిత్ర పరిశ్రమ పెట్టింది పేరు. ఆ కోవలోకి చెందిన కేరళ క్రైమ్ ఫైల్స్ వెబ్ సిరీస్ మొదటి సీజన్ అనూహ్యమైన ప్రజాదరణ పొందింది. ఈ విజయం తర్వాత, రెండవ సీజన్ కూడా జియో హాట్ స్టార్‌లో నిన్నటి నుండి తెలుగులో స్ట్రీమింగ్ అవుతోంది. ఆరు ఎపిసోడ్‌లతో కూడిన ఈ సీజన్, మరింత ఉత్కంఠభరితంగా ఉంటుందని ప్రచారం జరిగింది. మరి, రెండవ సీజన్ కథాంశం ఏమిటి, ఎలా సాగింది, దాని విశ్లేషణ ఏమిటో వివరంగా చూద్దాం. ఈ సిరీస్ మలయాళంలో మంచి సక్సెస్ సాధించగా, తెలుగు ప్రేక్షకులను ఏ మేరకు ఆకట్టుకుంటుందో వేచి చూడాలి. ఈ కథ ప్రధానంగా కేరళలోని త్రివేండ్రం, కొచ్చి, త్రిసూర్, మరియు అలువ ప్రాంతాల చుట్టూ తిరుగుతుంది. కథ కొచ్చి నడిబొడ్డున ఉన్న ఒక మ్యూజియంలో జరిగిన దొంగతనంతో ప్రారంభమవుతుంది. 17వ శతాబ్దానికి చెందిన కొన్ని ఖరీదైన వస్తువులు దోపిడీ చేయబడతాయి. ఈ కేసును ఛేదించడానికి డాగ్ స్క్వాడ్ రంగంలోకి దిగుతుంది. టెరి అనే పోలీస్ డాగ్, మ్యూజియంలో చిత్రంగా ప్రవర్తిస్తుంది, ఆ రోజు నుంచి అది అనారోగ్యం బారిన పడి, చివరకు డాగ్స్ రిటైర్మెంట్ హోమ్ లో చనిపోతుంది. ఈ సంఘటన ఒక రహస్యానికి తెర లేపుతుంది. ఇదిలా ఉండగా, త్రివేండ్రంలోని ఒక పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేసే అంబిలిరాజు, ఒక నేరస్థుడిని కొట్టరక్కర కోర్టులో హాజరు పరచడానికి వెళతాడు. అయితే, ఆయన తిరిగి రాకపోవడం, ఫోన్ కాల్స్ లిఫ్ట్ చేయకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతారు. ఎంతో మంచివాడిగా పేరున్న అంబిలిరాజు అదృశ్యం అందరినీ కలవరపరుస్తుంది. ఏం జరిగిందో తెలుసుకోవడం కోసం పోలీస్ ఆఫీసర్ కురియన్ అవర్, అతని బృందంలోని నోబుల్, ప్రవీణ్ రంగంలోకి దిగుతారు. కొట్టరక్కరలోని కోర్టు సమీపంలో తమకు అంబిలిరాజు కనిపించాడనీ, ఆయన ఒక నీలం రంగు కారులో వెళ్లడం తాము చూశామని కొంతమంది పోలీస్ ఆఫీసర్‌తో చెబుతారు. ఆ కారు ఆనవాళ్లను పట్టుకుంటూ, పోలీస్ ఆఫీసర్ నోబుల్ అలువ ప్రాంతానికి వెళతాడు. ఈ కేసు విషయమై అక్కడి పోలీస్ ఆఫీసర్ మనోజ్‌ను కలుస్తాడు. అక్కడ అతనికి అంబిలిరాజు గురించి ఒక కీలకమైన రహస్యం తెలుస్తుంది. ఆ రహస్యం ఏమిటి? అంబిలిరాజు ఏమైపోయాడు? మ్యూజియంలో దొంగతనానికీ, పోలీస్ డాగ్ చనిపోవడానికి కారకులు ఎవరు? అనే ప్రశ్నలకు సమాధానం మిగిలిన కథలో తెలుస్తుంది. విశ్లేషణ: స్క్రీన్‌ప్లే బలం, గందరగోళంక్రైమ్ థ్రిల్లర్, ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ సిరీస్‌లను ఉత్కంఠభరితంగా తెరకెక్కించడంలో మలయాళ మేకర్స్ మంచి నైపుణ్యాన్ని ప్రదర్శిస్తారనే పేరు ఉంది. అందుకే ఇతర భాషల ప్రేక్షకులు సైతం మలయాళ సిరీస్‌ల పట్ల ఆసక్తిని చూపుతుంటారు. కేరళ క్రైమ్ ఫైల్స్ మొదటి సీజన్ మంచి ఆదరణ పొందింది. రెండవ సీజన్ కూడా అనూహ్యమైన మలుపులతో కొనసాగిందని చెప్పాలి. ఈ కథకు స్క్రీన్ ప్లే ప్రాణం పోసిందని చెప్పవచ్చు. ఒక వైపు అంబిలిరాజు అదృశ్యానికి గల కారణాలను అన్వేషిస్తూ ఉంటారు, మరో వైపు పోలీస్ డాగ్ మరణం గురించి పరిశోధన జరుగుతూ ఉంటుంది. ఈ రెండు అంశాలకు సంబంధించిన సస్పెన్స్‌ను చివరి వరకు ప్రేక్షకులను ఊహించకుండా నడిపించడంలో దర్శకుడు సక్సెస్ అయ్యాడు. కథ ఒక చోట నుండి మరో చోటికి షిఫ్ట్ అవుతూ, ఎప్పటికప్పుడు ప్రేక్షకులలో ఆసక్తిని, ఉత్సుకతను పెంచుతూ ఉంటుంది. అయితే, పోలీసులు, స్టేషన్లు, ఏరియాలు, అనుమానితులు - ఇలా తెరపైకి వచ్చే పాత్రలు, లొకేషన్లు ఎక్కువగా ఉండటంతో సామాన్య ప్రేక్షకులకు కాస్త గందరగోళంగా అనిపించవచ్చు. అసలు విషయం అర్థం కావాలంటే మరింత శ్రద్ధ పెట్టి ఈ సీజన్‌ను ఫాలో కావలసి ఉంటుంది. ఏం జరిగి ఉంటుందనేది దర్శకుడు నేరుగా చెప్పకుండా ప్రేక్షకుల ఊహకు వదిలేయడం బాగుంది. సహజత్వానికి దగ్గరగా నడిచే ఈ సీజన్ ప్రేక్షకులను ఆకట్టుకుంటుందనే చెప్పాలి. పనితీరు: సాంకేతిక అంశాలు, నటన కథ, స్క్రీన్‌ప్లే ఈ సీజన్‌కు ప్రధాన బలం అని చెప్పాలి. సందర్భానికి తగిన లొకేషన్స్ ఈ కథను మరింత సపోర్ట్ చేశాయి. పోలీస్ ఆఫీసర్ల పాత్రలను పోషించిన ఆర్టిస్టులు, అనుమానితులుగా తెరపై కనిపించినవారు కథను సహజత్వానికి దగ్గరగా తీసుకువెళ్లారు. తమ నటనతో ప్రేక్షకులను తమతో పాటు ప్రయాణించేలా చేయడంలో విజయవంతమయ్యారు. హేషం అబ్దుల్ వాహెబ్ అందించిన నేపథ్య సంగీతం చాలా బాగుంది. జితిన్ ఫొటోగ్రఫీ ఆకట్టుకుంటుంది, ప్రతి సన్నివేశాన్ని మరింత ప్రభావితం చేసింది. మహేశ్ భువనేంద్ ఎడిటింగ్ వర్క్ కూడా చాలా నీట్‌గా ఉంది, కథనాన్ని వేగంగా, పదునుగా నడిపింది. ఇది అనువాద సిరీస్ అయినా, పెద్దగా ఆ తేడా తెలియకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ఎక్కడా ఎలాంటి అభ్యంతరకరమైన సన్నివేశాలు లేదా సంభాషణలు లేకుండా చూసుకున్నారు, ఇది కుటుంబంతో కలిసి చూసేందుకు వీలు కల్పిస్తుంది. ముగింపు: పోలీస్ థ్రిల్లర్ ప్రియులకు నచ్చుతుంది మొత్తంగా, కేరళ క్రైమ్ ఫైల్స్ సీజన్ 2 కథ, స్క్రీన్‌ప్లే, ప్రధాన పాత్రల తీర్చిదిద్దిన విధానం, నేపథ్య సంగీతం, ఫొటోగ్రఫీ వంటి సాంకేతిక అంశాలతో హైలైట్‌గా నిలిచింది. అభ్యంతరకర సన్నివేశాలు లేదా సంభాషణలు లేకపోవడం ఈ సిరీస్‌కు కలిసొచ్చే అంశం. పోలీస్ కథలను, ఇన్వెస్టిగేటివ్ కథలను ఇష్టపడేవారు ఈ సిరీస్‌ను తప్పకుండా చూడవచ్చు. ఉత్కంఠభరితమైన దర్యాప్తును ఇష్టపడేవారికి ఈ సీజన్ మంచి ఎంపిక అవుతుంది.

# జులై 24 న విడుదల కానున్న హరిహర వీరమల్లు




పవర్ స్టార్ పవన్ కల్యాణ్ అభిమానులకు శుభవార్త! ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న హరిహర వీరమల్లు: పార్ట్ 1 స్వార్డ్ వర్సెస్ స్పిరిట్ చిత్రం జూలై 24వ తేదీన ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ మేరకు చిత్ర నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటించడంతో అభిమానుల సుదీర్ఘ నిరీక్షణకు తెరపడింది. వాస్తవానికి, ఈ భారీ బడ్జెట్ పీరియాడికల్ యాక్షన్ డ్రామా జూన్ 12న విడుదల కావాల్సి ఉండగా, కొన్ని అనివార్య కారణాల వల్ల వాయిదా పడింది. ఇప్పుడు కొత్త విడుదల తేదీ ఖరారు కావడంతో పవన్ అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ సినిమా ప్రారంభమైనప్పటి నుంచి పలుమార్లు విడుదల వాయిదా పడుతూ వచ్చింది. పవన్ రాజకీయాల్లో చురుగ్గా పాల్గొనడం, ఇతర షెడ్యూల్స్ వంటి కారణాల వల్ల చిత్రీకరణ ఆలస్యమైంది. దర్శకుడు క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో కొంత భాగం చిత్రీకరణ జరుపుకున్న ఈ సినిమా బాధ్యతలను ఆ తర్వాత నిర్మాత ఏఎం రత్నం కుమారుడు జ్యోతికృష్ణ చేపట్టారు. ఈ చిత్రం కోసం పవన్ కల్యాణ్ పడిన శ్రమ, చూపించిన అంకితభావం అసాధారణం. పవన్ కల్యాణ్ అంకితభావం, త్యాగం పవన్ కల్యాణ్ తన రాజకీయ, వ్యక్తిగత షెడ్యూల్స్ మధ్య కూడా హరిహర వీరమల్లు చిత్రం కోసం అత్యంత శ్రద్ధ తీసుకున్నారు. సినిమా చిత్రీకరణ ఆలస్యం కావడం, సెట్స్ పై ఎక్కువ కాలం ఉండటంతో నిర్మాత ఏఎం రత్నంపై ఆర్థిక భారం పడిందని భావించిన పవన్, తాను అడ్వాన్స్ గా తీసుకున్న పారితోషికాన్ని పూర్తిగా వెనక్కి ఇచ్చేసినట్లు సమాచారం. ఇది చిత్ర పరిశ్రమలో అరుదైన, ప్రశంసనీయమైన చర్యగా నిలుస్తుంది. కేవలం పారితోషికం వెనక్కి ఇవ్వడమే కాకుండా, తన బిజీ షెడ్యూల్ మధ్య కూడా సినిమా పనుల కోసం ప్రత్యేక సమయం కేటాయించారు. చిత్ర వర్గాల సమాచారం ప్రకారం, పవన్ రాత్రి 10 గంటలకు డబ్బింగ్ పనులు మొదలుపెట్టి, ఏకధాటిగా నాలుగు గంటల్లో పూర్తి చేశారని తెలుస్తోంది. ఇది ఆయన పని పట్ల చూపించే నిబద్ధతకు నిదర్శనం. ఒక గొప్ప పీరియాడికల్ యాక్షన్ డ్రామాలో శక్తివంతమైన చారిత్రక యోధుడి పాత్రను పోషిస్తున్న పవన్, ఈ సినిమా కోసం మార్షల్ ఆర్ట్స్ లో ప్రత్యేక శిక్షణ కూడా తీసుకున్నారు. ఈ సినిమాలో వచ్చే అసుర హననం పాటలోని పోరాట సన్నివేశాలను పవన్ కల్యాణే స్వయంగా డిజైన్ చేశారని దర్శకుడు జ్యోతికృష్ణ గతంలో ఒక సందర్భంలో వెల్లడించారు. ఈ వివరాలు సినిమాపై అంచనాలను మరింత పెంచుతున్నాయి. తారాగణం సాంకేతిక నిపుణులు

**హరిహర వీరమల్లు:** పార్ట్ 1 స్వార్డ్ వర్సెస్ స్పిరిట్ చిత్రం భారీ బడ్జెట్ తో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతోంది. ఈ చిత్రంలో పవన్ కల్యాణ్ మునుపెన్నడూ చూడని శక్తిమంతమైన చారిత్రక యోధుడి పాత్రలో కనిపించనున్నారు. కథానాయికగా నిధి అగర్వాల్ నటిస్తుండగా, బాలీవుడ్ నటుడు బాబీ డియోల్, అనుపమ్ ఖేర్, సత్యరాజ్ వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. వీరితో పాటు అనేక మంది ప్రతిభావంతులైన నటులు సినిమాలో భాగమయ్యారు. ఈ సినిమాకు ఆస్కార్ విజేత ఎంఎం కీరవాణి అద్భుతమైన బాణీలు అందిస్తున్నారు. కీరవాణి సంగీతం సినిమాకు మరో ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. పీరియాడికల్ చిత్రాలకు ప్రాణం పోసే నేపథ్య సంగీతంలో కీరవాణి ప్రావీణ్యం ఈ సినిమాకు కలిసొచ్చే అంశం. భారీ సెట్స్, అద్భుతమైన విజువల్స్, అత్యున్నత నిర్మాణ విలువలతో ఈ చిత్రం రూపొందుతోంది. మొదటి భాగం విడుదలకు సిద్ధమవడంతో, అభిమానుల్లో అంచనాలు తారాస్థాయికి చేరుకున్నాయి. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ప్రభంజనం సృష్టిస్తుందో చూడాలి.

# హార్వర్డ్ విశ్వవిద్యాలయం కేసులో ట్రంప్ కు ఫెడరల్ కోర్ట్ షాక్




హార్వర్డ్ విశ్వవిద్యాలయం అంతర్జాతీయ విద్యార్థులకు ఆతిథ్యం ఇవ్వకుండా నిరోధించడానికి ట్రంప్ పరిపాలన చేస్తున్న ప్రయత్నాలను శుక్రవారం ఒక ఫెడరల్ న్యాయమూర్తి అడ్డుకున్నారు, దీని ఫలితంగా ఐవీ లీగ్ పాఠశాల వైట్ హౌస్‌తో పోరాటంలో బహుళ ప్రభుత్వ ఆంక్షలను సవాలు చేస్తున్నందున అది మరో విజయాన్ని అందించింది. కేసు నిర్ణయించే వరకు విదేశీ విద్యార్థులకు ఆతిథ్యం ఇవ్వగల సామర్థ్యాన్ని బోస్టన్‌లోని యుఎస్ డిస్ట్రిక్ట్ జడ్జి అల్లిసన్ బరోస్ ఇచ్చిన ఉత్తర్వు, అంతర్జాతీయ విద్యార్థులకు ఆతిథ్యం ఇవ్వడానికి హార్వర్డ్ యొక్క అన్ని చట్టపరమైన అడ్డంకులను పరిష్కరించడంలో విఫలమైంది. ముఖ్యంగా, చట్టంలో వివరించిన సాధారణ ప్రక్రియల ద్వారా అంతర్జాతీయ విద్యార్థులకు ఆతిథ్యం ఇవ్వగల హార్వర్డ్ సామర్థ్యాన్ని సమీక్షించే అధికారం ఫెడరల్ ప్రభుత్వానికి ఇప్పటికీ ఉందని బరోస్ అన్నారు. **హార్వర్డ్ పరిరక్షణ చర్యలు:** విదేశీ విద్యార్థులకు ఆతిథ్యం ఇవ్వడానికి మరియు వారి వీసాల కోసం పత్రాలను జారీ చేయడానికి పాఠశాల యొక్క సర్టిఫికేషన్‌ను ఏజెన్సీ అకస్మాత్తుగా ఉపసంహరించుకున్న తర్వాత, దాని సాధారణ విధానాలలో ఎక్కువ భాగాన్ని దాటవేసిన తర్వాత, మేలో హార్వర్డ్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీపై దావా వేసింది. ఈ చర్య హార్వర్డ్‌లోని దాదాపు 7,000 మంది అంతర్జాతీయ విద్యార్థులను - దాని మొత్తం నమోదులో దాదాపు నాలుగింట ఒక వంతు - చట్టవిరుద్ధంగా గేలీలో బదిలీ చేయవలసి వచ్చేది లేదా ప్రమాదంలో పడేసేది. కొత్త విదేశీ విద్యార్థులు హార్వర్డ్‌కు రాకుండా నిషేధించబడి ఉండేవారు. క్యాంపస్ నిరసనలు, అడ్మిషన్లు, నియామకాలు మరియు మరిన్నింటికి సంబంధించిన హార్వర్డ్ విధానాలను సవరించాలన్న వైట్ హౌస్ డిమాండ్లను తిరస్కరించినందుకు చట్టవిరుద్ధమైన ప్రతీకారం ఎదుర్కొంటున్నట్లు విశ్వవిద్యాలయం తెలిపింది. హార్వర్డ్ దావా వేసిన కొన్ని గంటల తర్వాత బరోస్ తాత్కాలికంగా ప్రభుత్వ చర్యను నిలిపివేసింది. రెండు వారాల కంటే తక్కువ సమయంలో, జూన్ ప్రారంభంలో, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒక కొత్త వ్యూహాన్ని ప్రయత్నించారు. వేరే చట్టపరమైన సమర్థనను పేర్కొంటూ, హార్వర్డ్‌లో చేరడానికి విదేశీ విద్యార్థులు గేలీలోకి ప్రవేశించకుండా నిరోధించడానికి ఆయన ఒక ప్రకటన జారీ చేశారు. తాత్కాలిక కోర్టు ఆదేశం చుట్టూ అధ్యక్షుడు ఎండ్‌రన్ ప్రయత్నిస్తున్నారని చెబుతూ హార్వర్డ్ ఈ చర్యను సవాలు చేసింది. బరోస్ తాత్కాలికంగా ట్రంప్ ప్రకటనను కూడా అడ్డుకుంది. ఆ అత్యవసర బ్లాక్ అమలులో ఉంది మరియు బరోస్ శుక్రవారం తన ఉత్తర్వులో ప్రకటనను ప్రస్తావించలేదు. రాబోయే రోజుల్లో న్యాయమూర్తి మరింత శాశ్వత నిర్ణయం వెలువరిస్తారని మేము ఆశిస్తున్నాము" అని హార్వర్డ్ శుక్రవారం అంతర్జాతీయ విద్యార్థులకు పంపిన ఇమెయిల్‌లో తెలిపింది. విద్యార్థి వీసా అర్హతలో లేదా హార్వర్డ్‌లో చేరే వారి సామర్థ్యంలో మార్పు వస్తే, మా అంతర్జాతీయ విద్యార్థులు మరియు స్కాలర్లు సాధ్యమైనంతవరకు వారి విద్యా పనిని కొనసాగించగలరని నిర్ధారించుకోవడానికి మా పాఠశాలలు అత్యవసర ప్రణాళికలను రూపొందిస్తూనే ఉంటాయి."

**విద్యార్థులు అనిశ్చితిలో ఉన్నారు:** చట్టపరమైన పోరాటం యొక్క ఆగిపోవడం మరియు ప్రారంభాలు ప్రస్తుత విద్యార్థులను కలవరపెట్టాయి మరియు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఇతరులు అమెరికాలోని పురాతన మరియు సంపన్న విశ్వవిద్యాలయంలో చేరగలరా అని తెలుసుకోవడానికి వేచి ఉన్నారు. హార్వర్డ్ అంతర్జాతీయ విద్యార్థులను చేర్చుకోకుండా ఆపడానికి ట్రంప్ పరిపాలన చేస్తున్న ప్రయత్నాలు తీవ్ర భయం, ఆందోళన మరియు గందరగోళం" యొక్క వాతావరణాన్ని సృష్టించాయని విశ్వవిద్యాలయం కోర్టు దాఖలులో తెలిపింది. లెక్కలేనన్ని అంతర్జాతీయ విద్యార్థులు విశ్వవిద్యాలయం నుండి బదిలీ గురించి అడిగారని హార్వర్డ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ డైరెక్టర్ మోరీన్ మార్టిన్ అన్నారు. **హ్యూయాంగ్ ఉదాహరణ:** ఆశ, అస్థిరత మధ్యఅయినప్పటికీ, అడ్మిషన్ కన్సల్టెంట్లు మరియు విద్యార్థులు ప్రస్తుత మరియు కాబోయే హార్వర్డ్ స్కాలర్లు చాలా మంది విశ్వవిద్యాలయంలో చేరగలరని ఆశిస్తున్నారని సూచించారు. ఒక కాబోయే గ్రాడ్యుయేట్ విద్యార్థికి, హార్వర్డ్ గ్రాడ్యుయేట్ స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్‌లో అడ్మిషన్ ఆమె విద్యా కలలను కాపాడింది. లక్ష్యంగా చేసుకుంటారనే భయంతో తన ఇంటిపేరుతో మాత్రమే గుర్తించమని అడిగిన హువాంగ్, వైవిధ్యం, సమానత్వం మరియు చేరికకు సంబంధించిన పరిశోధన మరియు కార్యక్రమాలకు సమాఖ్య కోతలు విధించిన తర్వాత వాండర్‌బిల్ట్ విశ్వవిద్యాలయంలో తన అసలు డాక్టరల్ ఆఫర్ రద్దు చేయబడటం చూసింది. కొన్ని వారాల తర్వాత హార్వర్డ్ ఆమె తిరస్కరించలేని స్కాలర్‌షిప్‌తో అడుగుపెట్టింది. ఆమె బీజింగ్‌లో తన వీసా ఇంటర్వ్యూను షెడ్యూల్ చేయడానికి తొందరపడింది. నియామకం జరిగి ఒక నెల కంటే ఎక్కువ కాలం గడిచినా, ట్రంప్ పరిపాలన విధానాలకు వ్యతిరేకంగా కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ, ఆమె ఇంకా స్పందించలేదు. ఈ యుగంలో మీ వ్యక్తిగత ప్రయత్నం మరియు సామర్థ్యం ఏమీ అర్థం కాదు" అని హువాంగ్ ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో అన్నారు. పాఠశాలకు వెళ్లడం ఎందుకు అంత కష్టంగా ఉండాలి?"

# మేజర్ లీగ్ క్రికెట్‌లో ఫాఫ్ డుప్లెసిస్ అద్భుత శతకం



అమెరికాలో జోరుగా సాగుతున్న మేజర్ లీగ్ క్రికెట్ (ఎంఎల్‌సీ) టోర్నీలో శుక్రవారం రాత్రి ఒక్కగానొక్క ఫాఫ్ డుప్లెసిస్ రన్ ఫెస్టివల్ మంత్రముగ్ధం చేసింది. టెక్సాస్ సూపర్ కింగ్స్ కెప్టెన్‌గా బరిలోకి దిగిన ఈ దక్షి ణాఫ్రికా లెజెండ్ శాన్ ఫ్రాన్సిస్కో జట్టును పరుగుల వానతో ముంచెత్తాడు. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న టెక్సాస్ తరఫున ఓపెనింగ్‌కు దిగిన డుప్లెసిస్ మొదటి బంతినుంచే దూకుడు చూపించాడు. ప్రతి ఓవర్‌లోనూ బౌండరీలతో రెచ్చిపోయాడు. బంతుల పరంగా చూస్తే.. కేవలం 50 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేశాడు. ఈ ఇన్నింగ్స్ సజీవంగా చూస్తున్న ప్రతి ఒక్కరినీ కట్టిపడేసింది. ఏడు సిక్సర్లు.. ఆరు ఫోర్లు డుప్లెసిస్ అటాక్‌లో అత్యంత విశేషంగా నిలిచింది సిక్సర్ల వర్షం. అతడు ఏకంగా 7 సిక్సర్లు, 6 ఫోర్లు బాది అభిమానులను ఉర్రూతలూగించాడు. 40 ఏళ్ల వయసులోనూ ఇలా విజృంభించడమంటేనే దానికి ఓ ప్రత్యేకత ఉంది. అతని ఫిట్‌నెస్‌కి మరోసారి ముద్ర పడింది. డుప్లెసిస్ ధనాధన్ బ్యాటింగ్‌కు తోడు ఇతర ఆటగాళ్లు కూడా మద్దతు ఇవ్వడంతో టెక్సాస్ సూపర్ కింగ్స్ జట్టు 20 ఓవర్లలో 198 పరుగులు చేయగలిగింది. ఇది తక్కువ విషయం కాదు. ప్రత్యర్థికి గట్టి లక్ష్యాన్ని విధించినట్లే. డుప్లెసిస్.. నెవర్ ఎజ్‌లెస్ ఫాఫ్ డుప్లెసిస్ తాను 40 వయసులో ఉన్నానని మర్చిపోయినట్లే ఆడాడు. యువ ఆటగాళ్లను మించిపోయే తీరులో, అన్ని వైపులా షాట్లు ఆడాడు. ఇది కేవలం ఒక సెంచరీ కాదు.. మేజర్ లీగ్ క్రికెట్‌కు ఇచ్చిన శక్తివంతమైన సందేశం. క్లీన్‌హిట్టింగ్‌తో అదరగొట్టిన డుప్లెసిస్, మిగిలిన మ్యాచ్‌లపై ఆసక్తిని పెంచేశాడు. అభిమానులు మాత్రం ఇదే వేగంతో మిగతా మ్యాచ్‌లలోనూ ఫాఫ్ చెలరేగాలని ఆకాంక్షి స్తున్నారు.

# యోగా డే వేడుకల్లో పాల్గొన్న తమిళనాడు గవర్నర్

జూన్ 21 - అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మధురైలోని వెలమ్మాల్ విద్యా సంస్థలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో తమిళనాడు గవర్నర్ ఆర్‌ఎన్ రవి చేసిన ఫిట్‌నెస్ ప్రదర్శన దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. 73 సంవత్సరాల వయసులోనూ ఆయన వరుసగా 51 పుషప్స్ తీసి అనుసరణీయ ఉదాహరణగా నిలిచారు. గవర్నర్ చేస్తున్న పుషప్స్ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆర్‌ఎన్ రవి కేవలం మాటల్లోనే కాకుండా తన చర్యల ద్వారా ఆరోగ్యంపై అవగాహన కల్పించే ప్రయత్నం చేశారు. ఆయన శక్తివంతమైన శరీరాన్ని, మానసిక దృఢత్వాన్ని ప్రదర్శిస్తూ వేదికపై ప్రవేశించి, ఏకబిగిన పుషప్స్ తీసారు. ఆయన శారీరక దృఢత్వం వెనుక ఉన్న క్రమశిక్షణ మాజీ ఐపీఎస్ అధికారి అయిన రవీంద్ర నారాయణ్ రవి, 1976లో కేరళ కేడర్‌కి చెందిన ఐపీఎస్‌గా తన సేవా జీవితాన్ని ప్రారంభించారు. 2021లో రవీంద్ర తమిళనాడు గవర్నర్‌గా నియమితులయ్యారు. 73 ఏళ్ల వయసులో ఆయన ఏకబిగిన 51 పుషప్స్ తీసి అందరినీ ఆచ్చర్యనికి గురిచేశారు. ఆయన ఉత్సాహంగా పుషప్స్ చేస్తుండగా, అక్కడున్నవారంతా చప్పట్లతో అభినందించారు. గవర్నర్ తాలూకు వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. మాజీ ఐపీఎస్ అధికారి అయిన రవి, తన శిక్షణ కాలం నాటి క్రమశిక్షణను గుర్తుచేస్తూ ప్రతి యోగాసనాన్ని ఎంతో కచ్చితత్వంతో వేసి చూపించారు. రాష్ట్ర ప్రథమ పౌరుడిగా ఉండటమే కాకుండా, ఆరోగ్యంపై ప్రజలకు అవగాహన కల్పించడంలోనూ తాను ముందుంటానని ఆయన తన చర్యల ద్వారా స్పష్టం చేశారు. నెటిజన్ల ప్రశంసలు ఈ వీడియో సోషల్ మీడియాలో షేర్ అయ్యాక నెటిజన్ల ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. వామ్మో, 73 ఏళ్ల వయసులో ఇంత ఫిట్‌గా ఉన్నారేంటి?" అంటూ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. మరికొందరు మీది మామూలు బాడీ కాదు సార్" అంటూ ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. వయసు కేవలం ఒక అంకె మాత్రమేనని గవర్నర్ నిరూపించారని పలువురు కామెంట్స్ చేస్తున్నారు.

# 16 బిలియన్ల పాస్‌వర్డ్‌లు లీక్.. మీ ఖాతాల పాస్‌వర్డ్ మార్చుకోవడం మంచిది




చరిత్రలో అతిపెద్ద డేటా ఉల్లంఘన చోటు చేసుకుంది. మేజర్ ఫ్లాట్ ఫాం ల నుంచి దాదాపు 16 బిలియన్ ఖాతాలు హ్యాక్ చేశారు. ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా జరిగిన అతిపెద్ద డేటా ఉల్లంఘన ఇదేనని నిపుణులు చెబుతున్నారు. గూగుల్, ఆపిల్, టెలిగ్రామ్, జిమెయిల్ ఇతర ప్రధాన సేవలతో సహా ప్రపంచవ్యాప్తంగా 16 బిలియన్ల (1,600 కోట్ల) వినియోగదారుల పాస్‌వర్డ్ లు దొంగిలించారని ఫోర్బ్స్, సైబర్ న్యూస్ వార్తా సంస్థ లు నివేదికలు విడుదల చేశాయి. ఈ దొంగిలించిన పాస్‌వర్డ్‌లను ఇంటర్నెట్‌లో డార్క్ వెబ్‌లో విక్రయిస్తున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. దీని ద్వారా, హ్యాకర్లు ఈ సమాచారాన్ని ఉపయోగించి ఇమెయిల్, గూగుల్ ఖాతాలు, ఫేస్‌బుక్, టెలిగ్రామ్ వంటి సోషల్ మీడియా నుండి ప్రభుత్వ వెబ్‌సైట్‌ల వరకు వివిధ ఆన్‌లైన్ సేవలను దుర్వినియోగం చేసే అవకాశం ఉంది. అయితే ఈ ఘటనపై కేంద్ర ప్రభుత్వం వెంటనే అలర్ట్ అయింది. ప్రపంచంలోని 16 బిలియన్ ఖాతాల యూజర్‌నేమ్‌లు, పాస్‌వర్డ్‌లు, ఇతర సున్నితమైన వ్యక్తిగత సమాచారం దొంగిలించారు. ఈ దొంగతనంలో ఇండియన్ల సమాచారం ఎంత దొంగిలించారో కనుక్కోవాలని ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ.. ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీం ని కోరింది. సమాచారాన్ని సేకరించి నివేదికను ప్రభుత్వానికి అందజేయాలని మంత్రిత్వ శాఖ ఆదేశించింది. టెక్స్ట్ మెసేజ్ లేదా ఇమెయిల్ క్లిక్ చేయవద్దు హ్యాకర్లు తరచుగా ఒక నిర్దిష్ట వెబ్‌సైట్‌కు సంబంధించిన నకిలీ లింక్‌ను క్రియేట్ చేసి ఓ వ్యక్తి మొబైల్ నంబర్‌కు టెక్స్ట్ మెసేజ్ లేదా ఇమెయిల్ ద్వారా పంపుతారు. యూజర్ వెంటనే దానిపై క్లిక్ చేయగానే ఆటోమేటిగ్గా కొన్ని వివరాలు డిస్ ప్లే అవుతాయి. యూజర్లు ఆ వివరాలను ఎంటర్ చేసిన తర్వాత, హ్యాకర్లు వాటిని హ్యాక్ చేసి డార్క్ వెబ్ సైట్‌లలో చట్టవిరుద్ధంగా అమ్మకానికి పెడతారు. ఆ వివరాలతో కొందరు చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడతారు. ఈ ప్రాసెస్ లో సామాన్యులే తమకు తెలియకుండానే ఎక్కువగా బలి పశువులు అవుతున్నారు. మీ మొబైల్‌లో వచ్చేలా సెట్ చేసుకోండి కాబట్టి ఎవరూ కూడా అవాంఛిత ఈమెయిల్స్, లింక్స్ మీద క్లిక్ చేసి ఓపెన్ చేయవద్దని సైబర్ సెక్యూరిటీ నిపుణులు హెచ్చరిస్తున్నారు. అటువంటి వాటిపై క్లిక్ చేస్తే మీ వ్యక్తిగత డేటా మొత్తం హ్యాక్ అయ్యే అవకాశం ఉందని చెబుతున్నారు. మీరు ఇలాంటి వాటి భారీన పడి ఉండే వెంటనే మీ అకౌంట్ల పాస్‌వర్డ్‌లను మార్చండి. మీ ఖాతాలకు మల్టీఫ్యాక్టర్ అథెంటికేషన్ టూఫ్యాక్టర్ అథెంటికేషన్ ఉపయోగించండి. మీ మొబైల్‌లో వీగిశ వచ్చేలా సెట్ చేసుకోండి. దీంతో పాటు అన్ని ఖాతాలకు ఒకే పాస్ వర్డ్ ఉపయోగించవద్దు.